# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 3, సంచిక 6 | మే, 2023 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 6-8 | ఆలంబన క్షేత్రం |
| 9 | ఏ ఐ ఎస్ కే ఏ |
| 10 | తెలంగాణ |
| 11-13 | ఆంధ్ర ప్రదేశ్ |
| 14 | ఛత్తీస్గఢ్ |
| 15 | ఏ ఐ పి ఎస్ కే ఏ |
| 16 | కలం స్నేహితులు |
| 17 | వ్యవస్థాపక సీమ |
| 18 | వివాహ వేదిక |
| 19-20 | ప్రతిభాస్థలి |
| 21 | ఆరోగ్యమస్తు |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక పేజీ |


## మన వివిధ సంఘాల వ్యవహార వారసత్వం

లేఖ ప్రస్తుత సంచిక పేజీలను మేము సమకూరుస్తున్నప్పుడు, నా దృష్టిని ఆకర్షించిన ఒక అంశం ఐస్కా కోర్ కమిటీ సమావేశానికి సంబంధించిన వార్త. ముఖ్యంగా మన గౌరవనీయ నాయకులు శ్రీ డి.వి. కృష్ణారావు ప్రస్తావించిన 1979లో రిజిస్టర్ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం పునర్ వ్యవస్థీకరణ, ఏజీఎంలు/ఎన్నికల నిర్వహణ ఆవశ్యకత గురించి. అలాగే ఒడిశా, చత్తీస్ గఢ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, న్యూఢిల్లీ వంటి రాష్ట్రాలు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలని అయన అన్నారు.

గత రెండు సంచికలలో, నేను మొదట శిష్టకరణాల మధ్య ఐక్యత విషయంలో సవాళ్ల గురించి మాట్లాడాను, తరువాత మన సమాజానికి సేవ చేయడంలో శ్రేణుల ద్వారా వస్తున్న తదుపరి తరం గురించి మాట్లాడాను. ఈ క్రమంలో, కొత్త తరం అందుకోబోయే (ఐక్యత, ఇతర) సవాళ్ల వారసత్వం గురించి ఇప్పుడు మాట్లాడటం సహేతుకం.

ఏ తరానికైనా, వారసత్వంగా పరిగణించడానికి మన సంఘ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఉనికిలో ఉన్న వివిధ రిజిస్టర్డ్ అసోసియేషన్ల వ్యవహార స్థితిగతులే మంచి ఉదాహరణ. ఈ విషయంలో, ఈ సంఘాల పనితీరుపై ఎప్పటికప్పుడు అనేక ప్రశ్నలు వస్తూనే ఉన్నాయి.

ఆ వార్తాకథనం ప్రస్తావించిన కొన్ని రాష్ట్ర సంఘాలపై ఈ ప్రశ్నలు ఉన్నాయని మా అభిప్రాయం.

లేఖ ఇంతవరకు పరిశోధనాత్మక జర్నలిజంలోకి ప్రవేశించలేదు (కాబట్టి, మా వద్ద అన్ని వాస్తవాలు ఉండకపోవచ్చు), అయినప్పటికీ, తరచూ తలెత్తే కొన్ని సాధారణ ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలని ఆయా రాష్ట్ర సంఘాల్లోని మన నాయకులను మేము అభ్యర్థిస్తున్నాము:

చివరి ఏజీఎం ఎప్పుడు జరిగింది?

గత ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

అసోసియేషన్ కు సభ్యత్వం యొక్క రికార్డు ఉందా? ఎందుకంటే చట్టబద్ధమైన సమావేశాలు మరియు ఎన్నికలకు అవసరమైన 'కోరమ్'కు ఇది ఒక ముఖ్యమైన అంశం కాబట్టి.

ఆర్థిక మరియు ఇతరత్రా అన్ని రికార్డులు, నిర్వహించబడుతున్నాయా?

సంబంధిత రిజిస్ట్రార్ ఆఫ్ అసోసియేషన్స్ కు అవసరమైన క్రమానుగత రిపోర్టింగ్ లేదా రిటర్నులు దాఖలు చేస్తున్నారా?

కొత్త తరం గళంగా లేఖ ఉండాలని మా అభిలాష. ఈ ప్రశ్నలు ఆవశ్యకమైనవిగా మేము భావిస్తున్నాము. ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఉంటే, అవి సంఘాలను నిర్వహించే బృందాల పై కూడా స్పష్టతను ఇస్తాయి. ఈ అస్పష్టతే మన సమాజంలో, మన సంఘాలలో విభేదాలకు కొన్నిసార్లు మూలం.

వారు విడిచిపెట్టిన వారసత్వానికి మన పెద్దలకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది, తర్వాతి తరం. అలాంటి వారసత్వం మచ్చలేనిదిగా ఉండేలా మన పెద్దలు చూసుకోవాలి.

*- నరహరినాథ్ శేఖరమంత్రి*

*వ్యవస్థాపక ప్రచురణకర్త, శిష్టకరణం లేఖ*

*వ్యవస్థాపక సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక*

## కొన్ని అస్వీకారాలు


ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).


SISTAKARANAM శిష్టకరణం ఐక్యవేదిక IKYAVEDIKA

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## అశ్రునయనాల మధ్య కీ. శే. పక్కి దివాకర్ అంతిమ యాత్ర

వేలాదిగా వెళ్లిన శిష్టకరణసంఘనాయకులు, వైయస్సార్ సిపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు బంధుమిత్రులు. వైసీపీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యుడు కీ. శే. పక్కి వెంకటసత్య దివాకర్ అంతిమ వీడ్కోలు అశ్రునయనాల మధ్య ముగిసింది. అభిమాన నేతకు అంతిమ వీడ్కోలు చెప్పడానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా అభిమానులు, నాయకులు, బంధువులు భారీగా తరలివచ్చారు. కీ. శే. దివాకర్ స్వగ్రామమైన మర్రి పాలెం, మళ్ళ రాము నాయుడు కాలనీ, భువనేశ్వరి పెయింటింగ్ గోడౌను పక్కన చేపల మార్కెట్ దగ్గర్లో 27-4-2023 గురువారం నాడు పార్థివదేహన్ని పలువురు సందర్శించి ఆయన భౌతిక కాయానికి నివాళు లర్పించి అంజలి ఘటించారు. కీ. శే. దివాకర్ పార్థివదేహన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కీ. శే. దివాకర్ భౌతికకాయం వద్ద నివాళి అర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు.

కీ. శే. పక్కి దివాకర్ గారికి నివాళులు అర్పించిన వారిలో విశాఖ నగర డిప్యూటీ జియాని శ్రీధర్, విశాఖ నగర వైసీపీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, విశాఖపట్నం నియోజవర్గం వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ శంకర నారాయణ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, వైసీపీ నాయకులు దాడి రత్నాకర్, కోలా గురువులు, బెహరా భాస్కరరావు, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కంటిమహంతి అనుష శశిధర్ పట్నాయక్, విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కేకే రాజు, మాజీ కార్పొరేటర్ కొల్లా బత్తులు వెంగళరావు, మంత్రి రాజశేఖర్, పేడాడ రమణకుమారి, పిల్లా సుజాత, శ్రీదేవి వర్మ, 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మా రెడ్డి,కేబుల్ ఆపరేటర్స్ సంఘసభ్యులు నాయకులa◌ు, విలేకరులు, లీడర్ పత్రిక సంపాదకులు వి. వి. రమణమూర్తి అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు, శిష్టకరణసంఘనాయకులు, బంధువులు తదితరులు వున్నారు.

పుణ్యక్షేత్రమైన పూరీ జగన్నాథస్వామి దర్శనానంతరం 26-4-2023 బుధవారంనాడు గుడిదగ్గరలోనే అకస్మాత్తుగ చనిపోవడంజరిగిన విషయం తెలిసినదే. ఆరోజు రాత్రి వారి పార్థివదేహాన్ని విశాఖపట్నం తీసుకురావడం జరిగింది. రాత్రి 11గం నుండి బంధువులు, శిష్టకరణ నాయకులు పి యన్ మూర్తిపట్నాయక్ గారు తదితరులు సహాయంగా ఉండడంజరిగింది. ఉదయం 5గం నుండి విశాఖ శిష్టకరణ సంఘం - కంచరపాలెం నాయకులు బలివాడహరిబాబు గారు, సదాశివుని బాబూరావుగారు, పావనిగారు, బాసూరు శ్రీనివాసుగారు, విశాఖజిల్లా శిష్టకరణ సంఘం నాయకులు గొడబ ప్రభాకరదాసుగారు, సీతమ్మధార శిష్టకరణ సంఘం నాయకులు సాలూరు మోహనరావుగారు కీ. శే. దివాకర్ గారి పార్థివదేహాన్ని దర్శించి నివాళులర్పించారు. ఆలిండియా శిష్టకరణం సంఘం నాయకులు డి వి కృష్ణారావు గారి సంతాపసందేశాన్ని అయ్యన్నమహంతి రామకృష్ణారావు గారు తెలియజేసారు. విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘం మరియు ఇతర ప్రాంతశిష్టకరణసంఘం నాయకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారు, పివిటి రమణా రావుగారు, సదాశివుని లక్ష్మణ రావుగారు హాజరయి నివాళులర్పించారు. కీ. శే. దివాకర్ గారు బిసి లకు ఇతోధికంగా సాయంచేసిన నాయకులని, కేబుల్ ఆపరేటర్స్ సంఘానికి అధ్యక్షులుగా, వైయస్సార్ సి పిపార్టీ కి వీరు చేసిన సేవలు ఘనమైనవని, వీరీ లేనిలోటు తీర్చలేనిదని వీరి అకాలమరణం దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. సాయంత్రం వీరి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ గారు తదితరులు ఉన్నారు.







## నివాళులర్పించిన మీడియా


దివాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి అమర్నాథ్


వాస్తవం
పక్కి దివాకర్కు నివాళులు


సాక్షి
'దివాకర్ మృతి బీసీలకు తీరని లోటు'




పక్కి దివాకర్కు అంతిమ వీడ్కోలు


పక్కి మృతికి సంతాపం


వీరు లేని లోటు తీర్చలేనిది.




పక్కి దివాకర్కు ఘన నివాళి

## 06-05-2023 న పెద్దకర్మ

తేది 06.05.2023 శనివారం, మర్రిపాలెం లో ఉన్న వేమన కళ్యాణవేదిక లో రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు దివంగత కీ శే పక్కి దివాకర్ గారి సంస్మరణ సభ, మరియు పెద్దఖర్మ కార్యక్రమం కి శే దివాకర్ గారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు, శిష్టకరణ నాయకులు, వై సి పి నాయకులు విషన్నవదనాల మద్య దివాకర్ గారి చిత్రపటం ఎదుట సంతాపం తెలియజేసారు.



# కీర్తి కిరీటాలు

## సామాజిక సేవ, మహిళా సాధికారతకు పురస్కారం




న్యూఢిల్లీలోని రాడిసన్ బ్లూలో జరిగిన ఏషియన్ ఎమిరేట్స్ డామినెన్స్ కాన్ఫరెన్స్‌లో శ్రీమతి బలివాడ సుజాతకు "ఉమెన్ లీడర్స్ ఫోరమ్" ద్వారా “సామాజిక సేవ మరియు మహిళా సాధికారత” లో చేసిన కృషికి అవార్డును అందజేశారు. ఈ అత్యుత్తమ విజయానికి 'లేఖ' ఆమెకు అభినందనలు తెలియజేస్తోంది.

శ్రీమతి బలివాడ సుజాత శ్రీ బలివాడ వెంకటరావు (ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సర్వీసెస్, కట్ని, మ.ప్ర) గారి భార్య.

## అవధానుల తో శరత్కవి



శ్రీ విశ్వభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ (హైదరాబాద్) ఆవిర్భావ ఉత్సవాలలో లబ్ధప్రతిష్ఠులైన అవధాన మహాకవుల సమక్షంలో కవి సమ్మేళనంలో పాల్గొని సన్మాన సత్కారాలను పొందిన శరత్కవి డబ్బీరు వెంకట రమణమూర్తి, హైదరాబాద్.

## స్టూడెంట్స్ సింపోసియం లో శిష్టకరణాలు





విశాఖపట్నం వాస్తవ్యులు, శిష్టకరణప్రముఖులు, సైంటిస్టు శ్రీ బలివాడ రవికుమార్ గారు (IPESS, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ప్లోజివ్స్, ఆంధ్రప్రదేశ్ మరియు పాండిచేరి రాష్ట్రాలు) , 13 -4-2023 తేదీలో విజయనగరం యమ్ వి జి ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన రెండురోజుల స్టూడెంట్ టెక్నికల్ సింపోజియమ్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిపార్టుమెంట్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ వారి ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన శిష్టకరణ ప్రముఖ సైంటిస్టు డా. రఘుపాత్రుని భీమారావు గారిని ఘనంగా సన్మానించారు.

## సూపెరిండేంట్ అఫ్ పోలీస్ చే ‘వాసు’ కు సన్మానం



శ్రీ శ్రీ శ్రీ బాలత్రిపురసుందరీ కాల భైరవపీఠం (దేవాలయం) గురువుగారు శ్రీ గణేష్ గారు, శ్రీకాకుళం జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ దైవసమానులు శ్రీ విఠలేశ్వర్ గారి సమక్షంలో మన శిష్టకరణ ప్రముఖ నాయకుడు, శ్రీకాకుళం వాస్తవ్యులు, శ్రీ కూర్మనాథ దేవస్థానం పాలకమండలి సభ్యులయిన శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) గారినిఘనంగా సన్మానించారు.

## యంగ్ జీనియస్ అవార్డు




హైదరాబాద్ కు చెందిన మాస్టర్ డబ్బిరు శ్రీనివాస్ విశాల్ కుమార్ పట్నాయక్ కు సీవీ రామన్ మ్యాథ్స్ & సైన్స్ యంగ్ జీనియస్ అవార్డు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి లభించింది.

## స్టీల్ సిటీ రోటరీ క్లబ్ సెక్రటరీ గా తిరుపతిరావు



వాల్తేరు క్లబ్‌లో వైజాగ్ కపుల్స్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సిద్ధం పెస్ట్ అండ్ సెట్ 2023-24 కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ ఆర్. సుబ్బారావు, గాజువాక స్టీల్‌సిటీ రోటరీ క్లబ్ నూతన ప్రెసిడెంట్, సెక్రటరీగా ఎన్నికైన సీహెచ్ రిషికేష్, బాసంగి తిరుపతిరావులకు నియామకపత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో నూతన ప్రెసిడెంట్, సెక్రటరీలను గాజువాక శిష్టకర్ణ సంఘ నాయకులు సర్వ శ్రీ బలివాడ సత్యారావు, కరకవలస గౌరీ ప్రసాద్‌రావు, డబ్బీరు హరికుమార్, ఉమా వెంకటేశ్వరరావు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాజువాక గాంధీనగర్ పెద్దలు అభినందనలు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక







ఇటీవల బార్ అసోసియేషన్లకు జరిగిన ఎన్నికల్లో పలు చోట్ల శిష్టకరణాలు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

రాయగడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా శ్రీ కాశీమహంతి దేవి పట్నాయక్ ఎన్నికయ్యారు.

శ్రీకాకుళం జిల్లా పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పలాస, శ్రీకాకుళం కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్న శ్రీ నౌపాడ విశ్వేశ్వరరావు ఎన్నికయ్యారు.

యలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తునికి చెందిన న్యాయవాది శ్రీ శేఖరమంత్రి శ్రీనివాస్ పట్నాయక్ ఎన్నికయ్యారు.

## రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ లో ఎన్నిక



శ్రీకాకుళం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలలో మన శిష్టకరణం ప్రముఖులు శ్రీ బాసూరు సంతోష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్, బూర్జ మండలం మరియు శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు, డిప్యూటీ తహసిల్దార్, శ్రీకాకుళం మండలం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ల గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వీరికి అభినందనలు.

## మహారాజ ఇంజనీరింగ్ కళాశాల ముఖ్య అతిథిగా డా. భీమారావు





2023 ఏప్రిల్ 12న విజయనగరంలోని మహారాజా గజపతిరాజు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లో కెమికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన నేషనల్ టెక్ సింపోజియంకు డాక్టర్ రఘుపతినేని భీమారావును ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

# కీర్తి కిరీటాలు

## అంబెడ్కర్ జయంతి లో మనవారు



1) విజయనగరం కలెక్టరేట్ దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహం కి, అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మాలవేసి పాలాభిషేకం చేసి, తరువాత విజయనగర జిల్లా లో వున్న రైల్వే స్టేషన్ పరిధిలో బీసెట్టి బాబ్జి గారు ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ కాలనీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది.



2) శ్రీ మంత్రి శ్యామసుందర్, వైజాగ్, ఫౌండర్ సెక్రటరీ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఒక కార్యక్రమములో సౌత్ సెంట్రల్ చీఫ్ ఆడిటర్ సుహాసిని గారి తో పాల్గొని ఘనముగా మానవ హక్కుల పరిరక్షణ కు కృషి చేసిన 15 మంది ని సత్కరించారు.





3) అంబేద్కర్ జయంతి సందర్భంగా అవిలాల గ్రామంలో అంబేద్కర్ కాలనీ నందు అవిలాల సర్పంచ్ చెందిలి వెంకటరమణ గారి అధ్వర్యములో నిర్వహించిన జయంతి వేడుకలలో ఏ ఎస్ ఫౌండేషన్ అధినేత అవిలాల శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన మహోత్సవ సభలో పలువురు వక్తలు అంబేద్కర్ చేసిన సేవలు మననం చేసుకొన్నారు. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు వ్యక్తి కాదు శక్తిగా ఎదిగి భారతదేశాన్ని ప్రపంచంలో అత్యున్నత స్థాయిలో నిలబెట్టిన మహోన్నత శిఖరం అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు.









4) ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు, కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు, రాజాంలో గల పాలకొండ రోడ్ కూడలియందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు.

## యుధిష్ఠ కు సర్టిఫైడ్ అనలిస్ట్ అవార్డు

ఖిలాయ్ కి చెందిన శ్రీ లుంబూరు శ్రీనివాస గారి కుమారుడు శ్రీ యుధిష్ఠ లుంబూరు, సర్టిఫైడ్ అనలిస్ట్ అర్హత సాధించి, బెంగళూరులోని సెపియన్స్ యుకె వైస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా ప్రొఫెషనల్ డెసిగ్నేషన్ ఆఫ్ సర్టిఫైడ్ అనలిస్ట్ బిరుదును పొందాడు. లేఖ ఆయనను అభినందిస్తూ, ఆయన ప్రయత్నాలన్నింటికీ శుభాకాంక్షలు తెలుపుతోంది.






## ఏపీజీఈఎఫ్ ప్రధాన కార్యదర్శిగా సుదర్శన్ పట్నాయక్



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఎపిజిఇఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన శ్రీ గండ్రేటి తిరుమల వెంకట సుదర్శన్ పట్నాయక్ (జిటివి సుదర్శన్ పట్నాయక్) గారికి అభినందనలు, శుభాకాంక్షలు. విశాఖలో జరిగిన 70 సంఘాల సర్వసభ్య సమావేశంలో ఆయన ఎన్నికయ్యారు. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం (పీఎస్హెచ్ఎంఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, మరియు పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ (పీఆర్టీయూ) 102 జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్ పట్నాయక్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఫిన్ టెక్ టాప్ 100 మహిళల్లో కు. శ్వేత

సింగపూర్ లోని యూబీఎస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పనిచేస్తున్న కుమారి శ్వేత డొంకాడను ఫిన్ టెక్ మ్యాగజైన్ ఫిన్ టెక్ రంగం నుంచి 2023 టాప్ 100 మహిళల జాబితాలో ఎంపిక చేసింది.

వివరాలు ఇక్కడ: https://fintechmagazine.com/magazine/fintech-top-100-women-2023

ఈమె హైదరాబాదులోని ఎ.జి.ఆఫీస్ డిప్యూటీ డైరెక్టర్ స్వర్గీయ శ్రీ డొంకాడ రవీంద్రకుమార్ గారి కుమార్తె.




## "ఏ. పి. మా" సంయుక్త కార్యదర్శి గా శివకుమార్ ఎన్నిక



శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (AP-MAA) సంఘంలో సంయుక్తకార్యదర్శి (జాయింట్ సెక్రటరీ) గా ఎన్నికకాబడి పదవీబాధ్యతలు 16-4-2023 నాడు స్వీకరిస్తున్న సందర్భంగా అభినందనలు.

## సహాయ సహకారాలందించే వ్యక్తిగా డా. కృష్ణగారు



మార్చ్ 28 వ తేదీ, 2023 న మూడు రోజుల పాటు "ఇంటర్ నేషనల్ ఎస్యూరన్స్ సెల్ మరియు డా. ఎస్. ఆర్. కె. గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, యానాం ల ఆధ్వర్యంలో నిర్వహించిన "అంతర్జాతీయ వ్యక్తిత్వ అభివృద్ధి" అనే అంశంపై జరిగిన చర్చావేదికలో "ఆర్.యు.ఎస్.ఎ" (RUSA) తరపున పాల్గొని తన మద్దతును తెలియజేశారు డా. కృష్ణ గారు.

## విద్యాశాఖ అధికారి గా పదోన్నతి



శ్రీకాకుళం జిల్లా నూతన డిస్ట్రిక్ట ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డి ఈ ఓ) గా పదోన్నతి పై నియమితులైన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ సదాశివుని తిరుమల చైతన్య కి అభినందనలు తెలియజేద్దాం.

లేఖ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ కృష్ణ



నరసన్నపేట మిలీనియం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గా శ్రీ సదాశివుని కృష్ణ ఎంపికయ్యారు. 2023-24 లైనిస్టిక్ సంవత్సరానికి ఆయన అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఈ మేరకు సభ్యులు ఏకగ్రీవంగా శ్రీ సదాశివుని కృష్ణ ను ఎన్నుకున్నారు.

## సంపాదకీయం

# శిష్టకరణ ఓబీసీ ఉద్యమం

*అవును...*

*ఒక ఉద్యమం ఉవ్వెత్తున లేవాలి కెరటం లా...*

*ఒక మహా యజ్ఞం... సమిధలు మనమే అవ్వాలి...*

*మన భవిష్యత్తు తరాల కొరకు...*

*కానీ అది*

*ఎప్పుడు... ఎలా...*

ప్రస్తుత ఓబీసీ ప్రయత్నాలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఒక సంవత్సరము లో దేశ కేంద్ర మరియు రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికలు ఉన్నాయి. ఏమి చేసినా ఈ మొదటి ఆరు నెలల కాలం చాలా విలువైనది. ఇది మన నాయకులు ముందే గ్రహించి ఉంటారని లేఖ భావిస్తున్నది.

వివిధ సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల మీద, స్థానిక రాజకీయ నాయకుల మీద తెచ్చే ఒత్తిడి చాలా కీలకం.

అందరూ శిష్టకరణం లు ఒకే పార్టీ లో ఉండటం అనేది అసంభవం. ఆ మాటకు వస్తే ఏ కులం లోనైనా, ఎక్కువ కుల సభ్యులు ఒక పార్టీ లో ఉండవచేమో కానీ మొత్తం కులం కాదు. కాబట్టి మనవారు తమ తమ రాజకీయ ప్రతిఫలాపేక్షలు చూసుకుంటూ, తమ బలం చూపించి మనకి ఓబీసీ ఆవశ్యకత వారి పార్టీ వారికి అర్థం అయ్యేట్టు చేసి, మనవారు సహాయ సహకారాలు ఆ పార్టీకి ఉంటాయనే సంకేతాలు ఈ రాజకీయ నాయకులు అర్థం అయ్యేట్టు చేసి, వీలైతే వారి నుంచి ఓబీసీ కొరకు పబ్లిక్ కమిట్మెంట్ లాంటి వి తీసుకుంటే ఇంకా మంచిది.

ప్రస్తుతం దేశం లో మరీ ముఖ్యముగా మన ఆంధ్రా లో చూసుకుంటే అన్ని పార్టీలలో మనవారు క్రియాశీలంగా ఉన్నారు. అంతే కాక మంచి కార్యక్రమాల తో ముందుకు వెళ్తున్నారు. రాజకీయాలలో ముందుండి శిష్టకరణ బావుటా ఎగురవేస్తున్నారు. ఇది శుభ పరిణామం. వీరే కొద్దిగ తమ రాజకీయ ఎగుదల తో పాటు ఓబీసీ కోసం పాటు పడితే బాగుంటుంది.

ప్రస్తుత రాజకీయ నాయకులకు శిష్టకరణం లకు ఏమి కావాలో తెలుసు. ఇది గత రెండు మాసములో జరిగిన మీటింగ్ లలో ప్రస్ఫుటంగా వెల్లడైంది. శ్రీ బంగారు లక్ష్మణ్ కానీ, శ్రీ విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి లు మనకు ఓబీసీ ఆవశ్యకత గురుంచి మాట్లాడారు. ఈ విషయము లో మన కుల నాయకులు విజయం సాధించినట్లే. వారికి అభినందనలు.

ఇప్పటి సంవత్సరం లో వారు ఓబీసీ కాగడా ను పట్టుకుని ముందుకు సాగితే తప్పక ఓబీసీ సాధించవచ్చు. అవును... ఓబీసీ పోరాటానికి మన ఆర్థిక స్థోమత సరిపోక పోవచ్చు. కానీ మన నాయకులు అడిగితే పెద్ద మొత్తం లో, అదీ కాక పోతే ఉడుతా సాయం చేసేవారు చాలామంది తప్పక ముందుకు వస్తారు. ఆ విధముగా ఆర్థిక వనరులు చేకుర్చుకుని పోరాడితే మన భవిషత్తు తరాల కు, కేంద్ర ప్రభుత్వ శాఖలలో మరీ కీలక పరిపాలనా, పోలీస్ శాఖ లలో బంగారు బాట వేసినట్లే.

చాణక్య నీతి ఉపయోగించి తమ కరణ తెలివితేటలతో ప్రత్యక్ష రాజకీయాల్లో తమ స్థానం సుస్థిర పరుచుకుంటూ, రాజకీయము గా ఎదుగుతూ ఓబీసీ కోసం ప్రయత్నం చేస్తారని, సాధిస్తారని ఆశిస్తూ...

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

## ముఖాముఖీ

# జీవితం ఎంపికలతో నిండి ఉంది

*తన ఎంపికల ప్రకారం కెరీర్‌ను మార్చుకుని సామాజిక సేవా కార్యక్రమాలను కూడా కొనసాగించిన శిష్టకరణంని చూశారా? స్థిర-ఆదాయ ఉద్యోగం నుండి కన్సల్టింగ్ ఉద్యోగానికి మారడం చాలా సాహసోపేతమైన ఎంపిక, కానీ అది విజయవంతమైంది. అతను ఎక్కడ ఉన్నా సామాజిక కార్యక్రమాలు చేయాలనే ప్రమేయం మరియు నిబద్ధత. ఈ పరిచయంతో రాయ్‌పూర్‌కి చెందిన డబ్బిరు ప్రభాకర్ రావుతో కనెక్ట్ కావచ్చు. మనం ఆయన మాటలు విందాం.*

*మీ విద్య మరియు వృత్తి మార్గం గురించి మాతో పంచుకోండి.*

నేను వెస్ట్ బెంగాల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహించిన ఖరగ్‌పూర్‌లో మాధ్యమిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించాను. మొదటి బ్యాచ్‌లో నేను మాత్రమే పరీక్షలో ఉత్తీర్ణత సాధించాను, అందుకే పాఠశాల నా పేరును బంగారు అక్షరాలతో నమోదు చేసింది. నేను ఖరగ్‌పూర్‌లోని రైల్వే బాయ్స్ హయ్యర్ సెకండరీ స్కూల్ నుండి 12వ తరగతి పాసయ్యాను. నేను కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.కామ్ చేశాను. మేము 1985లో రాయ్‌పూర్‌కి మారాము. నేను రాయ్‌పూర్‌లోని దుర్గా కాలేజ్ ఆఫ్ లా నుండి నా LLB డిగ్రీని పొందాను, ఇది పండిట్ రవిశంకర్ యూనివర్సిటీ తో అనుబంధంగా ఉంది. పని చేస్తున్నప్పుడు, నేను ప్రైవేట్‌గా M.A. (ఎకనామిక్స్) మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో PG డిప్లొమా కూడా చదివాను.

అకౌంట్ ఎగ్జిక్యూటివ్, అసిస్టెంట్ మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్) మరియు అకౌంట్స్ మేనేజర్ నుండి రాయ్‌పూర్ నగరం మరియు చుట్టుపక్కల ఏరియా మేనేజర్ వరకు ప్రైవేట్ పరిశ్రమలో నా 18 సంవత్సరాల కెరీర్ మార్గం విస్తరించింది. 2008లో ప్రైవేట్ సెక్టార్ నుండి నేను స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన తర్వాత, నేను రియల్ ఎస్టేట్ మరియు ఇన్సూరెన్స్ రంగాలలో ఉన్నాను మరియు ఇప్పటికీ కొనసాగుతున్నాను.

*మీరు రియల్ ఎస్టేట్ మరియు బీమా రంగాన్ని ఎలా ఎంచుకున్నారు?*

ఈ క్రమంలో నేను నా స్నేహితులని కొందరిని నిర్మాణ సంస్థకి పరిచయం చేశాను. నా పరిధి మరియు సామర్థ్యాన్ని చూసి, M/s S.K. బిల్డర్లు నాకు రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీని అందించారు మరియు అది నాకు గొప్ప ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. నేను ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నప్పుడు, నేను పార్ట్‌టైమ్ ప్రాతిపదికన స్థిరాస్తి వ్యాపారాన్ని కొనసాగించాను. ఒక మంచి రోజు, నేను పూర్తి సమయం ప్రాతిపదికన రియల్ ఎస్టేట్ మరియు బీమారంగంలో ఉండాలని ఎంచుకున్నాను. అందుకే జీవితం ఎంపికలతో నిండి ఉంటుంది.

*దయచేసి మీ సామాజిక కార్యకలాపాలు మరియు గుర్తింపుల గురించి తెలియజేయండి.*

పశ్చిమ బెంగాల్‌లో తెలుగు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారిస్తూ, 1982లో ఖరగ్‌పూర్‌లో ప్రవాస్ ఆంధ్రా స్టూడెంట్స్ అసోసియేషన్‌ని స్థాపించాను. 1986లో రాయ్‌పూర్‌లో ఫెడరేషన్ ఆఫ్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్‌ను స్థాపించి, దాని ప్రధాన కార్యదర్శి కె. ముకుంద బాబు తో కలిసి అనేక కార్యక్రమాలు నిర్వహించాను.

D.R.C పట్నాయక్, అప్పటి అధ్యక్షుడు, రాజకుమారి పాత్రో, బెహరా రాజ్‌గోపాల్, మరియు B. రమేష్ పట్నాయక్ వంటి ప్రముఖ వ్యక్తులతో కలిసి ఛత్తీస్‌గఢ్ స్టేట్ శిష్టకరణం అసోసియేషన్ బ్యానర్‌లో సామాజిక కార్యక్రమాలు, పరిచయ సమ్మేళనం, విద్యా కార్యక్రమాలు మొదలైనవాటిని నిర్వహించాను. నేను 2011 వరకు 18 సంవత్సరాలు సంఘం కోశాధికారిగా ఉన్నాను. రాయ్‌పూర్ తెలుగు సంక్షేమ సంఘానికి రెండు పర్యాయాలు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాను.



**డబ్బిరు ప్రభాకర్ రావు**

**తండ్రి:** కీ.శే దివంగత డబ్బిరు సత్యనారాయణ

**తల్లి:** కీ.శే దివంగత జయలక్ష్మి

**భార్య:** కీ.శే దివంగత శశికళ

**పుత్రులు:** సాహిత్య మరియు సంకేత్

**స్వస్థలం:** వెలుసోడ గ్రామం, జలుమూరు తాలూకా, శ్రీకాకుళం జిల్లా

2018లో, సంక్రాంతి మిలన్ వేడుకల సందర్భంగా ఆల్-ఇండియా శిష్టకరణం అసోసియేషన్ నన్ను "ఆణిముత్యం" అవార్డుతో సత్కరించింది. నేను PNK, ఖరగ్‌పూర్ మరియు సత్య సేవా సమితి, ఖరగ్‌పూర్ నుండి కూడా అవార్డులు మరియు రివార్డులను పొందాను.

*మీ సాహిత్య రచనల గురించి మాకు చెప్పండి.*

"శశికిరణం", "వికసిత పద్మం", "యువత మేలుకో", "కవికన్న కమ్మని కల", "సౌందర్య లహరి", "నా గురువుంటే", "నాన్నకు నిర్వచనం", "నాలో నీవు", ఆ (నాకు) వేదన, "ఆషాఢ మాసం, "నాలో నేను, "అర్ధాంగి, "వీరుల సిరులు, "యువత మారుతొండ్లు, "రుతు బ్రాహ్మణం, "మౌన వేదన, "ఊహల వూపిరి, "ప్రభాత భేరి"మరియు మరెన్నో వ్యాసాలు రాశాను.

*మన సంఘానికి ఏదైనా సందేశం ఉందా?*

"ఐక్యత బలం," మరియు ఐక్యంగా ఉండండి. సమాజం నుండి ఎప్పుడూ విడిపోకండి; లేకపోతే, మీరు ఒంటరిగా మరియు నిస్సహాయంగా మారతారు. మంచి చేయండి మరియు మంచిగా ఉండండి.

*దయచేసి లేఖపై మీ అభిప్రాయం.*

"లేఖ" చాలా మందిని పరిచయం చేస్తుంది మరియు శిష్టకరణముల యొక్క సామర్థ్యాలను గుర్తిస్తుంది. లేఖ చిరకాలం జీవించాలని కోరుకుంటున్నాను.

*లేఖ ప్రభాకర్ రావుగారి ప్రతిభను మరియు అన్ని విధాలుగా నిబద్ధతను గుర్తించడం ఆనందంగా ఉంది. అతని భవిష్యత్ ప్రయత్నాలన్నిటిలోనూ అతనికి శుభాకాంక్షలు.*

*--జె.చంద్రబాబు ఇంటర్వ్యూ చేసి మంత్రి నరసింహారావు సంకలనం చేశారు*

# బహిరంగ వేదిక

## ఐఏఎస్ ఆశావహులు, వారి స్ఫూర్తి

మన శిష్టకరణం IAS ఔత్సాహికులందరికీ విజ్ఞప్తి. ఈ సంవత్సరం సివిల్స్ పరీక్ష (ప్రిలిమ్స్. మెయిన్ మరియు ఇంటర్వ్యూ) లో మా శిష్టకరణం జెండాను ఉన్నతంగా నిలిపి, టాప్ ర్యాంకులు పొందండి.

శిష్టకరణం పూర్వ సంవత్సరాల్లో IAS కోసం ఆశించే యువకులు OC కేటగిరీ కింద మాత్రమే కష్టపడి చదివి సివిల్స్ పరీక్షలో విజయం సాధించారు. విశాఖపట్నం నుండి శ్రీ బలివాడ వెంకటరావు 2000 సంవత్సరంలో UPSC పరీక్షలో ఎంపికయ్యారు మరియు IOFS (ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సర్వీసెస్) కు కేటాయించబడ్డారు, ఇప్పుడు AGM (GOI లో జాయింట్ సెక్రటరీ కేడర్) గా పనిచేస్తున్నారు, విశాఖపట్నం నుండి శ్రీ పట్నాయికుని దిలీప్ కుమార్ 2015 సంవత్సరంలో 415వ ర్యాంక్ పొంది, ఇండియన్ రెవెన్యూ సర్వీస్‌కు కేటాయించబడడం జరిగింది. అలాగే రాజమండ్రికి చెందిన శ్రీ తరుణ్ పట్నాయక్ 2021 సంవత్సరంలో 99వ ర్యాంక్‌ని పొందారు, వీరు IAS (జిల్లా కలెక్టర్) కి కేటాయింపు పొందవచ్చు.

వీరే కాకుండా శ్రీ బలివాడ రవికుమార్ (శ్రీకాకుళం) 2012 లో యూపీయస్ సి వారు నిర్వహించిన ఐపిఈయస్ యస్ (ఇండియన్ ఫారెస్టు సర్వీసు లాగా ప్రత్యేకమైన పరీక్ష) లో విజయం సాధించి డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్ ప్లోజివ్స్, ఆంధ్రప్రదేశ్ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు సేవలందిస్తున్నారు.

ఐఏఎస్ పరీక్షల్లో సెలెక్ట్ కావాలని కష్టపడి చదవాలనేది శిష్టకరణం యువతలో ట్రెండ్. అంత మంచి జరుగుగాక. సివిల్స్‌కు ఎంపికైన మన యువకులు కొంత మంది ఎంతైనా అవసరం. మీలో న్యాయశాస్త్ర పట్టా పొందిన కొందరు న్యాయవ్యవస్థ సర్వీస్ టాప్ పోస్టుల కోసం కూడా ప్రయత్నించవచ్చు, ఆలా శిష్టకరణం జెండాను ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంచి గత వైభవాన్ని తిరిగి పొందవచ్చు. మా ఆశీస్సులు మీతో ఉన్నాయి.

*- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం*

# ఆలంబన క్షేత్రం

## ఇంటర్ లో 90% సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

6-4-2023 నాడు ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షాఫలితాలలో 90 శాతం మార్కులతో ఉత్తీర్ణులయిన శ్రీకాకుళం జిల్లా వాసులైన విద్యార్థినీ విద్యార్థులకు మన శిష్టకరణ సేవాతత్పరులు శ్రీకాకుళం పట్టణవాస్తవ్యులు విశ్రాంత నైర వ్యవసాయకళాశాల ప్రొఫెసర్ డా. ఆరికతోట కనకరాజు ప్రోత్సాహక బహుమతి ఇవ్వడానికి నిర్ణయించారు.

అందుకని విద్యార్థినీ విద్యార్థులు వివరాలతో డా. కనకరాజుగారిని ఫోన్ 9440857230 లో సంప్రదించగలరు.

1) శ్రీకాకుళం జిల్లా వాసులయి ఉండాలి.

2) ఇంటర్ ద్వితీయ సం. పరీక్షలో 90 శాతంమార్కులు వచ్చి ఉండాలి.

3) వేరే మన శిష్టకరణ సంఘాలుగానీ, వ్యక్తులుగానీ ఇస్తున్న నగదు ప్రోత్సాహకాలు అందుకున్నా సరే దీనికి అర్హులు.

## హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమం 20

శ్రీకాకుళం జిల్లా అరసవిల్లి ఆదిత్య నగర వాసి శ్రీ కళ్లేపల్లి రమేష్ నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్ ప్రమాదంలో కాలు, చేతులకు శస్త్ర చికిత్స జరగడంతో వృత్తి రీత్యా ఏ పనీ చేయలేకపోవడంతో ప్రస్తుతం ఈ కుటుంబం ఇబ్బందుల్లో ఉంది. శ్రీ కళ్లే పల్లి రమేష్ భార్య శ్రీమతి కళ్లేపల్లి సుజాత గారికి కుట్టుమిషన్ కుట్టడం మరియు నేర్పడం తెలియడంతో, మనమంతా తలో చెయ్యి వేసి ఆర్థిక సహాయం అందించినట్లయితే వారికి రెండు కుట్టు మిషన్ల కొనివ్వడం ద్వారా స్వయం ఉపాధి అనగా కుట్టుమిషన్ కుట్టు కొని మరియు నలుగురికి శిక్షణ ఇస్తూ వారికి ఉపాధి కలిగించి వారి కుటుంబాన్ని ఆదుకునే వాళ్ళం అవుతాం. కావున ప్రతి బంధువు స్పందించి ఆర్థిక సహాయం చేయగలరని కోరుకుంటున్నాం. ఆర్థిక సహాయం చెయ్యాలి అనుకున్న వాళ్ళు ఎప్పటిలానే ఉమా మహేశ్వరరావు పక్కి ఫోన్ పే ఆర్ గూగుల్ పే 9392234863 కి చేయగలరని కోరుకుంటున్నాం. ఇట్లు అడ్మిన్స్

## 1008 మంది శ్రీవారి మెట్టు మార్గంగా పాదయాత్ర చేస్తున్న శ్రీవారి భక్తులకు అన్నదానం

శ్రీకాకుళం కు చెందిన మహంతి శ్రీనివాస్ గారు తలపెట్టిన మహా యజ్ఞంలో భాగంగా దక్షిణ భారతదేశం నలుమూలల నుండి 1008 భక్తులు అందులో 170 మంది బాల గోవిందులు (పిల్లలు) గోవిందా వాట్సాప్ గ్రూప్ ద్వారా అందరూ తిరుపతిలోని శ్రీనివాసం దగ్గర కలిసి 30-04-2023 వ తేదీ ఆదివారం నాడు శ్రీవారి మెట్టు మార్గంగా పాదయాత్రగా తిరుమలకు బయలుదేరిన భక్తులందరికీ ఉదయాన అల్పాహారంగా పొంగలి అందించిన ఏ ఎస్ ఫౌండేషన్. ఈ సందర్భంగా ఏఎస్ ఫౌండేషన్ అధినేత అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ ఇంతటి గొప్ప మహా యజ్ఞంలో మా సంస్థ ఏ ఎస్ ఫౌండేషన్ ద్వారా శ్రీవారు భక్తులకు సేవ చేయటం పూర్వజన్మ సుకృతమని గతంలో మహంతి శ్రీనివాస్ గారి ద్వారా 700 మంది భక్తులకు అల్పాహారం అందించామని మరలా ఇప్పుడు 1008 మంది భక్తులకు అల్పాహారం అందించడం ఎంతో ఆనందదాయకమైన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవిలాల నాగరత్నమ్మ, పూడి ముని కృష్ణారెడ్డి గారు, సాంబశివరావు గారు, సుందర మూర్తి గారు, వి. రమేష్ దంపతులు, కిరణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్భంగా పేద తల్లులకు సాయం



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సాధారణంగా మహిళలను గౌరవించడం ద్వారా జరుపుకుంటారు, కానీ శ్రీమతి సంధ్య రాజ్ మరియు ఆమె బృందం మాతృత్వాన్ని జరుపుకోవడం, పేద తల్లులకు మరియు వారి నవజాత శిశువులకు సహాయం చేయడం ద్వారా స్త్రీని అలంకరించడానికి చాలా వినూత్నమైన మార్గాన్ని ఎన్నుకున్నారు. రాయపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని తల్లులు, శిశువులకు 2023 మార్చి 28న ఆహారం, పండ్లు, దుస్తులు అందించారు.



## బొబ్బిలి శిష్టకరణాలకు మాత్రమే

బొబ్బిలి శిష్టకరణ బంధువులు అందరికి తెలియచేయునది... 2023 విద్యా సంవత్సరం లో, రెండవ సంవత్సరం ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణత

సాధించిన వారి మార్కుల మెమోలు (xerox copy, phone number)

శ్రీ వంతరాం శ్రీ రామమూర్తి (9440254168) గారికి తేదీ 07-05-2023 లోగా అందచేయగలరు felicitation చేయువారికి, వేదిక, తేదీ తర్వాత తెలియచేయు చేయుము.

*- ఎన్. ప్రకాష్ రావు*
*ప్రధాన కార్యదర్శి,*
*బొబ్బిలి శిష్టకరణ అసోసియేషన్.*

# ఆలంబన క్షేత్రం

## హెల్పింగ్ హాండ్స్ 19 వ ఈవెంట్ ముగింపు



గ్రూప్ లో శిష్టకరణం బంధువులు 71 మంది స్పందించి సహాయం చెయ్యడం ద్వారా మొత్తం రూ. 48,230 /-న విశాఖపట్నం, ఎమ్.వి.పి. కోలనీ, మహాత్మ గాంధీ హాస్పిటల్ దగ్గర శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అపోజిట్ లో ఉన్న పార్క్ నందు సర్వశ్రీ గోడబ ప్రభాకర్ దాస్, సదాశివుని లక్ష్మణ రావు, బాసూరి శ్రీనివాసరావు, పక్కి శేఖర్ ఆధ్వర్యంలో దాతల వివరాలు చదివి శ్రీమతి కరకవలస శోభా దేవి కుమారుడు అయిన శ్రీ కరకవలస రామ్మోహన్ కి అందజెయ్యడం జరిగింది. ఇంతటితో 19 వ సేవాకార్యక్రమాన్ని ముగించడమయినది అని శ్రీ ఉమామహేశ్వరావు పక్కి గ్రూప్ లో తెలిపారు.

## లయన్స్ క్లబ్ గాజువాక వైద్య శిబిరం

లయన్స్ క్లబ్ విశాఖపట్నం గాజువాక వారు మరియు చైతన్య డిగ్రీ మరియు పి. జి కళాశాల, డాక్టర్ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత మధుమేహం టెస్టులు నిర్వహించి డయాబెటిస్ పేషంట్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియపరిచారు. ఉచితంగా నిర్వహించిన ఈ అవకాశాన్ని సుమారు 140 మంది వరకు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చంద్రమహాలక్ష్మి, డైరెక్టర్ కృష్ణకుమారి రాధ, పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు మరియు లయన్ బలివాడ సత్యారావు పాల్గొన్నారు.



## గాజువాక సంఘ ఉదారత



గాజువాక నివాసి శ్రీమతి బలివాడ విజయకుమారి గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత అనారోగ్య కారణాలు వల్ల తీవ్ర ఆర్ధిక సమస్యలుతో ఆమె మరియు ఆమె కుటుంబం తీవ్రశ్రీ ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని గాజువాక శిష్ట కరణ సంఘ కార్యవర్గ సభ్యులు అందరు కలసి ఈ రోజు ఉదయం ఆమె ఇంటికి వెళ్లి కార్యవర్గం తరపున 20 వేల రూపాయలు నగదు అందచేస్తూ మేమంతా మీ వెనుక వున్నాము మీరు అధైర్య పడవద్దని చెప్పడం జరిగింది. త్వరలోనే మిగతా దాతలు సహకారం తో మరింత సహాయం చేయగలమణి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో గాజువాక శిష్ట కరణం సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ బలివాడ సత్యారావు, సర్వ శ్రీ బాసంగి తిరుపతి రావు కరకవలస గౌరీప్రసాదరావు, నాగుమంత్రి వెంకటేశ్వర రావు, డబ్బీరు శ్రీకాంత్, ముంగండ సుబ్రమణ్యా ప్రసాద్, కరకవలస ప్రసాద్, విజయలక్ష్మి, మణిపాత్రుని సత్యానారాయణ, శివ్వం రమేష్, ప్రతాపరావు, శ్రీనివాసరావు, పొట్నూరు ఫణీంద్ర పాల్గొనడం జరిగింది. ఇంకా స్వచ్ఛందంగా దాతలు ఎవరైనా ముందుకు వచ్చి హాస్పిటల్ ఖర్చు నిమిత్తం సహకరించాలని సంఘసభ్యులు కోరారు.

ఇంకా ఎవరైనా సహాయం చేయదలచుకున్న వారు శ్రీ బాసంగి తిరుపతి రావు మొబైల్ నెంబర్ కు పంపగలరు.

## సేవా సంస్థ కు ఇరువై వసంతాలు పూర్తి



శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి, 20 వసంతాలు పూర్తి చేసుకుంది. బిచ్చగాళ్ల కు స్వీట్స్, మరియు మిక్సర్, ఆహారం పోట్లాలు కొంతమంది కి ఇడ్లీ ఇవ్వడం జరిగింది.

డాక్టర్ కుప్పిలి కీర్తిపట్నాయక్. శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కు ఈ సందర్భముగా "లేఖ" అభినందనలు. మరియు ఇలాగే మరో 20 సంవత్సరములు నిరంతరాయముగ మీ సేవలు కొనసాగాలని ఆశిస్తున్నాము.

## ప్రశంసాయోగ్య వెనుకబడిన విద్యార్థుల ఫండ్ కు డా. భీమారావు విరాళం



THE INSTITUTION OF ENGINEERS (INDIA)
DURGAPUR LOCAL CENTRE
NEHRU AVENUE, B-ZONE DURGAPUR
Phone: 9475912594
Email: durgapurlc@ieindia.org
Website: www.ieidurgapurlc.org

Cash/Cheque Receipt

Receipt #: 1126 | Date: 18/03/2023

Cheque Received from DR. RAGHUPATRUNI BHIMA RAO of ₹ 50000/- (Rupees fifty thousand only) as a Donation for CHDB Award Fund to the meritorious as well as financially backward students.

| | |
|---|---|
| Total Amount Due | 0.00 |
| Amount Received | 50000.00 |
| Balance Due | 0.00 |

Pavment Received

Cash
Cheque ✓
Other

Signed By

ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్, దుర్గాపూర్ బ్రాంచ్, వెస్ట్ బెంగాల్ కు డా. భీమారావు, సిహెచ్ బిడి అవార్డు ఫండ్ కొరకు, రూ. 50,000/- విరాళం ఇచ్చారు. ఈ ఫండ్ ప్రశంసాయోగ్య మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయబడుతుంది.

## గాజువాక సంఘం వారి స్పందన



మన గాజువాక Y జంక్షన్లో నివాసముంటున్న మన కులబంధువు శ్రీ పట్నాయకుని సత్యారావు గత కొద్ది కాలంగా లంగ్స్ సంబంధిత అనారోగ్య కారణాలు వల్ల తీవ్ర ఆర్థిక సమస్యలుతో ఆతను మరియు అతని కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని గాజువాక శిష్ట కరణ సంఘ కార్యవర్గ సభ్యులు అందరు కలసి ఈ రోజు సాయంత్రం ఆయన ఇంటికి వెళ్లి కార్యవర్గం తరపున 12 వేల రూపాయలు నగదు అందచేస్తూ మేమంతా మీ వెనుక వున్నాము మీరు అధైర్య పడవద్దని చెప్పడం జరిగింది. వీలైనంత త్వరలోనే మిగతా దాతలు సహకారం తో మరింత సహాయం చేయగలమని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతి రావు మరియు పెద్దలు కరకవలస గౌరీప్రసాదరావు, N. వెంకటేశ్వర రావు పట్నాయక్, డబ్బీరు హరి, ఎల్. ఉమ (RTO ఏజెంట్) , డాక్టర్ డి. శ్రీకాంత్, ఎం.ఎస్. ప్రసాద్, మణిపాత్రుని సత్యనారాయణ, శివ్వం రమేష్ పాల్గొనడం జరిగింది.

# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు అరికతోట విరాళాలు (ఏప్రిల్ '23)

– సొసైటీ కార్యాలయానికి 10 కుర్చీల కొనుగోలుకు నరసన్నపేట శిష్టకరణం యూనిట్ కు రూ. 5,000/- ఇచ్చారు.

– డయాస్ నిర్మాణం కోసం శ్రీకాకుళం జిల్లా వోమరవల్లిలోని డైట్ ట్రైనింగ్ స్కూల్ సహాయక పనులకు రూ.10,000/- విరాళం. ఇటుకల ఖరీదు అందించిన డాక్టర్ కనకరాజు.

– ఎండ నుంచి రక్షణ పొందేందుకు వృద్ధులు, రిక్షా కార్మికులకు శ్రీకాకుళంలోని సత్యసాయి పెద్దమందిరంలో రూ.3,000/- విలువైన 50 టోపీలను పంపిణీ చేశారు. ఈ పద్ధతిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తున్నారు.







**Free Medicines**

**by courier for 100 days**

**SOLEN**

**PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor's approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## 200 మందికి అన్నదానం నిర్వహించిన ఏ ఎస్ ఫౌండేషన్



ఆర్ఎస్ఎస్ పూర్వ ప్రాంత ప్రచారక్ మరియు ఎస్ వి యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ విశ్రాంత ప్రొఫెసర్ మహాదేవ మంగళం సుందర మూర్తి గారు మరియు సూర్య కళ దంపతుల 46 వ వివాహ మహోత్సవ సందర్భంగా ఏ ఎస్ ఫౌండేషన్ తరపున అవిలాల పిల్లారేశ్వర స్వామి ఆలయం నందు 200 మందికి ఆహారం తయారు చేసి రుయా హాస్పిటల్ ఆవరణలో అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అవిలాల శ్రీధర్, శ్రీ సుందర మూర్తి గారు, శ్రీ ముని కృష్ణారెడ్డి గారు, శ్రీ సచిన్ వివేక్, శ్రీరవి తదితరులు పాల్గొన్నారు.

## కరణం శిష్టకరణం ఐక్యవేదిక వారిచే పరీక్ష కిట్ అందజేత



కరణం శిష్టకరణం ఐక్యవేదిక, చిత్తూరు పట్టణము తపోవనం నందు వెలసి ఉన్న శ్రీ శ్రీ పరమేశ్వర స్వామి వారికి పూజలు జరిపి కరణం నిరంజన్ బాబు ఆధ్వర్యంలో, పదవ తరగతి పరీక్ష వ్రాయబోవు విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరణం శిష్టకరణం ఐక్యవేదిక నాయకులు అవిలాల శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిలాల శ్రీధర్ మాట్లాడుతూ ఈరోజు ఆ పరమేశ్వరుని ఆశీస్సులతో కరణం శిష్టకరణం ఐక్యవేదిక రెండవ కార్యక్రమంగా చిత్తూరు పట్టణము నందు పదవ తరగతి పరీక్ష వ్రాయబోవు కరణం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తూ వారు పరీక్షలు బాగా వ్రాయాలని అత్యున్నత మార్కులతో విజయం సాధించాలని స్వామి వారిని ప్రార్ధించి వారిని ఆశీర్వదించాము, ఇలా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కరణాలు శిష్టకరణాలు అందరూ కలవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రకాష్, తులసీనాథ్, వెంకటరమణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులకు భోజన వసతి

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధి ఏనుగుమహల్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల చిన్నారులకు జేసీఐ ఎస్ఎంఏ చైర్మన్ శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటుచేసారు. పొట్టా వెంకటప్పారావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో భోజనం, బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగాలయన్స్ డాక్టర్ బాడాన దేవభూషణరావు హాజరయ్యారు.



# సౌభ్రాతృత్వ పుట —ఐస్కా (AISKA)

## ఐస్కా కోర్ కమిటీ సమావేశం

ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ కోర్ కమిటీ ఆన్ లైన్ సమావేశం 14 ఏప్రిల్ 2023న జరిగింది. ఈ సమావేశానికి ప్రెసిడెంట్ శ్రీ డి.వి. కృష్ణారావు శిష్టకరణం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఇతర ఆఫీస్ బేరర్లు శ్రీ డి.వి. రమణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్, శ్రీమతి. రాజకుమారి పాత్రో, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ చౌదరి ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్, శ్రీ డి.బి.ఎస్. కుమార్, వైస్ ప్రెసిడెంట్, శ్రీ గుమ్మా ఉమాశంకర్ రావు, కోశాధికారి, శ్రీ బార్లి విజయ్ కుమార్, అడ్మిన్ సెక్రటరీ.

2023 ఫిబ్రవరి 11 మరియు 12 తేదీల్లో హైదరాబాద్‌లోని NI-MSMEలో జరిగిన ఐస్కా లోని EC సభ్యులందరి కుటుంబ సభ్యులతో కలిసి జాతీయ సమావేశం, 'ఆత్మీయ సమ్మేళనం' విజయవంతం కావడం పట్ల అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు ఎనలేని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐస్కా సభ్యుల మొదటి ముఖాముఖి జాతీయ సమావేశం మరియు ముఖ్యమైన సమస్యలపై చర్చలు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన వారందరికీ మరియు వారి కుటుంబ సభ్యులు, నిర్వాహకులు, కార్యకర్తలు, వక్తలు, అతిథులు మరియు ఇతరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఏవైనా అభిప్రాయాలు, సూచనలు, తదితరాల కోసం హాజరైన సభ్యులందరి అభిప్రాయాలను ఆయన కోరారు.

ఫిబ్రవరి 2023న శ్రీ డివి రమణ మూర్తి గారి మాతృమూర్తి, శ్రీమతి హేమలత గారి మృతి పట్ల సమావేశం తన సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఒక నిమిషం మౌనం పాటించారు.

డాక్టర్ చౌదరి ప్రసాద్ మన సంఘంలోని కుటుంబాల అంచనాలను అందుకోవడానికి మ్యారేజ్ బ్యూరో యొక్క ప్రాముఖ్యతను వ్యక్తం చేశారు. ఈవెంట్‌లో ప్రారంభించిన వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాలతో AISKA నెట్‌వర్క్ చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొంతమంది EC సభ్యులకు ఐస్కా యొక్క చట్టపరమైన, ఆర్థిక, ప్రచారం, మ్యాట్రిమోని మరియు డిజిటలైజేషన్ వంటి బాధ్యతలను కేటాయించడాన్ని ఆయన సమూహానికి గుర్తు చేశారు. అన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యక్రమ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.

ఐస్కాని ఆర్థికంగా బలోపేతం చేయడంపై సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలకు శ్రీ గుమ్మా ఉమాశంకర్ రావు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన వివాహ వేదికను ప్రస్తావిస్తూ ఐస్కా బ్యానర్‌లో ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు.

శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో నిర్ణయాలు/ప్రతిపాదిత చర్యలు రాష్ట్ర స్థాయికి మరియు దిగువన అన్ని సంస్థలకు విస్తరించాలని నొక్కి చెప్పారు. అవసరమైన సభ్యులందరికీ స్పష్టమైన ఫలితాలను అందించడం ద్వారా దృశ్యమానత కోసం ఐస్కా పని చేయాలని ఆమె అన్నారు.

ఐస్కా నాయకత్వం గ్రౌండ్ లెవల్ పరిచయాలను ఏర్పరచుకోవాలని మరియు విశాఖపట్నం, విజయనగరం, మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని కనీసం మూడు జిల్లాలను సందర్శించి తీసుకుంటున్న అన్ని చర్యలపై విస్తృత ప్రచారం చేయాలని శ్రీ DSB కుమార్ సూచించారు.

శ్రీ భరత్, ఢిల్లీ, ఐస్కా బ్యానర్‌తో ఉత్తర ఆంధ్ర జిల్లాల్లోని బలమైన ప్రాంతాలలో స్థానిక స్థాయి సమావేశాలను నిర్వహించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. ఇమేజ్ బిల్డింగ్ వ్యాయామాలు క్రమం తప్పకుండా జరగాలి. శ్రీమతి రాజ్‌కుమారి పాత్రో ఐస్కా కమ్యూనిటీ ప్రయోజనాల కోసం కార్యాచరణ-ఆధారిత కార్యకలాపాలను నిర్వహించాలని సమర్థించారు.

రాష్ట్ర, కేంద్ర సంస్థల మధ్య జరుగుతున్న పరిణామాలన్నింటినీ నాయకత్వం నిశితంగా పరిశీలిస్తోందని అధ్యక్షుడు శ్రీ కృష్ణారావు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సమస్యలపై మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ అసోసియేషన్ 1979లో రిజిస్టర్ అయిందని, AGMలు/ఎన్నికల నిర్వహణను పునరుద్ధరించాలని ఆయన పేర్కొన్నారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, న్యూఢిల్లీ మొదలైన రాష్ట్రాలు కూడా ఇలాంటి చర్యలు తీసుకోవాలి. సమాజం ఉన్నత స్థాయి సామర్థ్యం మరియు వృత్తి నైపుణ్యంతో పనిచేయడానికి ఐస్కా ఒక మార్పు ఏజెంట్‌గా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కూడా ఆయన వివరించారు.

*----నివేదించినవారు మంత్రి నరసింహారావు, లేఖ బృందం.*

## శిష్టకరణ విద్యార్థులకు ఐస్కా ప్రోత్సాహకాలు

దేశంలోని వివిధరాష్ట్రాలలో పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ +2 పబ్లిక్ పరీక్షల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ పరీక్షలలో 2023 సం. లో పాసయి 90శాతం దాటి మార్కులు వచ్చిన శిష్టకరణ విద్యార్థులు వారి వివరాలను స్థానిక శిష్టకరణసంఘాల ద్వారా మరియు సంబంధిత రాష్ట్ర శిష్టకరణ సంఘాల ద్వారా శిష్టకరణసేవాసమితి, ఆలిండియా శిష్టకరణసంఘం వారికి 31-5-2023 లోగా పంపగలరు. అలా మాకు అందినవాటిలో ఎక్కువమార్కులు వచ్చినవారిని ఎంపికచేసి మెరిట్ ప్రోత్సాహకాలతో సత్కరించడం జరుగుతుంది.

మీ వివరాలు ఈ కింది ఫార్మాట్ లో పంపండి.

1) విద్యార్థి పేరు (ఇంటిపేరు):

2) తల్లితండ్రుల పేరు:

3) పాస్ అయిన పరీక్ష (10 లేదా ప్లస్ 2):

4) బోర్డ్ పేరు (రాష్ట్ర/కేంద్ర) మరియు రాష్ట్రం:

5) మార్క్స్ పర్సంటేజ్:

6) పుట్టినరోజు:

7) అడ్రస్:

8) ఆధార్ కార్డ్ నంబర్:

9) మొబైల్/ ఫోన్ నంబర్:

10) పాస్ పోర్ట్ సైజు ఫోటో:

11) ఇ మెయిల్ ఐడీ:

12) మార్క్స్ లిస్ట్ ప్రతి:

మీకు ఎటువంటి సందేహాలు ఉన్న సంప్రదించండి – డబ్బీరు వెంకట కృష్ణారావు శిష్టకరణం, అధ్యక్షులు, ఆలిండియా శిష్టకరణ సంఘం (117/1988).

# సౌభ్రాతృత్వ పుట — తెలంగాణ

## రవీంద్రభారతి లో శరత్కవి కి సన్మానము



హైదరాబాద్ రవీంద్ర భారతి వేదిక పై తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కవనకిరణాలు తెలుగు సాహితీ సమాఖ్య వారి కవి సమ్మేళనం సంకలన ఆవిష్కరణ సభలో, శ్రీ నందిని సిధారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్, శ్రీ దేవానంద్ నాగెల్ల, ముంబయి సాహిత్య అకాడమీ మహరాష్ట్ర శాఖ అధ్యక్షులు, మౌనశ్రీ మల్లిక్, సినీ టీవీ గీత రచయిత, డా. దీపిక్ న్యాతి, సినీదర్శకులు, నంది అవార్డు గ్రహీతలచే శరత్కవి కి సన్మానము.

## జాతీయ సాహిత్య సంబరాలు లోశిష్టకరణ కవులకు ఘన సన్మానం

తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులుశ్రీ పిఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, శ్రీ ఎస్ వి ఫౌండేషన్ ఛైర్మన్ మోటూరి నారాయణరావు సంయుక్త ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో జాతీయ సాహిత్య సంబరాలు నిర్వహించారు. ఇందులో శిష్టకరణ కవులు పాల్గొని ఘన సన్మానాలు అందుకున్నారు. ముందుగా ఉగాది షడ్రుచుల కవనం ను అఖిల భారత శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ డ బ్బీరు వెంకట కృష్ణారావు విడుదల చేసి ప్రసంగించారు. సత్కారాలు అందుకున్న శిష్టకరనాలు సర్వ శ్రీ బలివాడ సత్యా రావు, డబ్బీరు వెంకటరమణ మూర్తి (శరత్కవి) డబ్బీర్రు శ్రీకాంత్ భోగిల ఉమామహేశ్వరరావు, కుప్పిలి రాజారావు, వాడాడ చంద్రశేఖర్ రావు, రామకృష్ణ (రామతాత), సింగుమహంతి శ్రీనివాసరావు, శ్రీమతి వాసవి కరకవలస, శ్రీమతి అరసాడ సంధ్య, శ్రీమతి అరసాడ సత్యవతి ల ను మేమెంటో, ప్రశంసాపత్రంతో సత్కరించారు.

## అంగరంగ వైభవంగా జాతీయ సాహిత్య సంబరాలు







పటాన్ చెరు పట్టణ కేంద్రంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ పిఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, శ్రీ ఎస్ వి ఫౌండేషన్ ఛైర్మన్ మోటూరి నారాయణరావు సంయుక్త ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సౌజన్యంతో జాతీయ సాహిత్య సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా పటాన్ చెరు జాతీయ రహదారి వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి సభా ప్రాంగణానికి తెలుగు కోసం సాహిత్య యాత్ర పేరుతో ఆయా రాష్ట్రాల నుంచి విచ్చేసిన కవులతో సాహిత్య యాత్ర నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాతృభాషను మర్చిపోతున్న క్రమంలో భాషను బతికించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలుగు మహాసభలను దేశం గర్వించే స్థాయిలో నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు జాతీయ నాయకులు, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్, తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ప్రారంభ సభకు బర్దిపూర్ దత్తగిరి పీఠాధిపతి మహంత్ శ్రీ డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ స్వామి విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ప్రోటెం మాజీ ఛైర్మన్ వి. భూపాల్ రెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు నాళేశ్వరం శంకరం, తానా ప్రపంచ వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ చింతపట్ల వెంకట చారీ, శ్రీనాథ కవి సార్వభౌమ వారసులు డాక్టర్ కావూరి శ్రీనివాస శర్మ ప్రసంగించి ఈ కార్యక్రమ ను కొనియాడారు.

### ఘనంగా శతాధిక కవి సమ్మేళనం, కవులకు పురస్కారాలు

తెలుగు వెలుగు సాహిత్య వేదిక, ఎస్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు రాష్ట్రాల నుంచి 600 మందికి పైగా కవులు, రచయితలు, సాహితి వేత్తలు హాజరయ్యారు. ఇందులో భాగంగా శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణకు చెందిన సుప్రసిద్ధ కవి పొన్నగంటి తెలగన్న వేదికతో ప్రారంభమైన కవి సమ్మేళనం సినారె, శ్రీశ్రీ, గురజాడ, కాళోజి, కొప్పరపు కవులు, సురవరం ప్రతాపరెడ్డి, కవయిత్రి మొల్ల వేదికల ద్వారా కవులు తమ కవనాలను వినిపించారు. ఆద్యంతం కవి సమ్మేళనం రసవత్తరంగా సాగింది.

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



జాతీయ సాహిత్య సంబరాలలో భాగంగా నాట్యాచారిణి గీత యజ్ఞశ్రీ బృందం, నాట్యాచారిణి పి. వసంత శోభ లచే ప్రదర్శించబడిన పలు సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

### పలు రాష్ట్రాల కవుల ఆత్మీయ కలయిక

తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎస్వీ ఫౌండేషన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జాతీయ సాహిత్య సంబరాలలో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన తెలుగు కవులు కలవడంతో ఆత్మీయ కవి సమ్మేళనం రమణీయంగా జరిగింది. తానా ప్రపంచ వేదిక తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి బృందం ప్రత్యేక ఆకర్షంగా నిలిచారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక నిర్వహించిన పలు షడ్రుచుల కవన సంకలనం పుస్తకావిష్కరణ, వంద అంతర్జాల సమావేశాలకు సంబంధించిన అంశాలపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా అరుదైన పురస్కారం, సర్టిఫికెట్లను తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు పిఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణరావు అందుకున్నారు. అనంతరం ఉగాది షడ్రుచుల కవన సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత శిష్ట కరణం సంఘం జాతీయ అధ్యక్షులు డివి కృష్ణారావు, ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వరరావు,, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయవాది తాళ్లూరి బలరాం చౌదరి, ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి, నంది అవార్డు గ్రహీత సాదనాల వేంకట స్వామి నాయుడు, హాస్య కవి శంకర్ నారాయణ తెలుగు వెలుగు సాహిత్య వేదిక ప్రధాన సలహాదారులు కిలపర్తి దాలి నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల చిన గౌరి నాయుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు నవనీత రవీందర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, డాక్టర్ గౌరవరాజు సతీశ్ కుమార్, కలం స్నేహం వ్యవస్థాపకులు సత్యారావు, పటాన్ చెరు కవులు, వివిధ సాహితీసంస్థల







ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సభ మన శిస్తకరణములచే శ్రీ పక్కి మూర్తి మరియు మోటూ రి నారాయణ రావు లచే నిర్వహించ బడటం మనకు ఎంతో గర్వకారణం.

వారికి లేఖ అభినందనలు.























# సౌభ్రాతృత్వ పుట — ఆంధ్ర ప్రదేశ్



## 1998 DSC లో సెలక్టయి పోస్టింగు అందుకున్న శిష్టకరణాలు

1998 DSC లో సెలక్టయిపోస్టింగు అందుకున్న మన వారందరికి హృదయపూర్వక అభినందనలు. 12-4-2023 నాడు జరిగిన కౌన్సెలింగ్ లో ఉపాధ్యాయులుగా ఎంపికకాబడి స్థానములు కేటాయించ బడినవారు:

సర్వశ్రీ

1) కంబవలస రమేష్
2) కరకవలస శ్రీధర్
3) గొడబ గోవిందరావు
4) భోగిల మోహన్ బాబు పట్నాయక్
5) పక్కి తిరుపతిరావు
6) అరసాడ చంద్రమౌళి
7) రావిపల్లి రామసూర్యారావు
8) బి వి శివప్రసాద్
9) ప్రతాపరావు జగదీశ్వరరావు
10) బగ్గామ్ వెంకటరావు (అరుకు)
11) డబ్బీరు వెంకటనరసింహ పట్నాయక్, గారమండలం, శ్రీకాకుళంజిల్లా
12) లఖనాపుర రమణపట్నాయక్
13) బి వి తిరుపతిరావు
14) ఆర్ సురేష్ బాబు
15) పట్నాయకుని సురేష్ బాబు
16) ప్రతాపరావు మధుసూదన్
17) బగ్గాం రాజేష్ (పెదమజ్జిపాలెం)
18) బగ్గాం పార్వతీశ్ కుమార్
19) ఉద్దవోలు కిరణ్ కుమార్
20) బగ్గాం వెంకటరమణ
21) దామోదరపాత్రుని ప్రసాదరావు
22) డొంకాడ వెంకటసత్య రాజగోపాల్ (యమ్ గుమడాం)
23) డొంకాడ విజయకుమార్
24) సింగుమహంతి అప్పారావు (యల్ కోటమండలం)
25 డబ్బీరువెంకటరమణమూర్తి (విజయనగరం జిల్లా)
26) బాసూరు కృష్ణ శేఖర్ (శ్రీకాకుళంజిల్లా. వీరు ప్రైవేటుకళాశాలలో లెక్చరరుగా చేస్తున్నారు.)
27) పట్నాయకుని మహేష్
28) రఘుపాత్రుని దుర్గావెంకటరావు
29) ఏ చంద్రమౌళీశ్వరరావు
30) మానాపురం రామ్మోహనరావు (డోకిశిల)
31) ఆమిటి రమేష్
32) పట్నాయకుని మహేశ్వరరావు
33) మానాపురం లక్ష్మి
34) శేఖరమహంతి సంజీవరావు
35) వాండ్రంగి ఝాన్సీరాణి
36) ఉరిటి శివప్రసాద్
37) బార్లీ సత్య

వీరికి లేఖ అభినందనలు.

సుమారు 35-40 మంది మన శిష్టకరణాలు మూడుజిల్లాలనుండే సెలక్ట అయినట్లు తెలిసినది. వీరందరికీ మా హృదయపూర్వక అభినందనలు. శుభాకాంక్షలు.

## భారతీ విద్యానికేతన్ వారి 30 వ వార్షికోత్సవ సత్కారం



విజయవాడ వన్ టౌన్ లో గల ప్రముఖ కళాశాల కెబియన్ కాలేజీ ఆవరణలో భారతీ విద్యానికేతన్ వారి 30 వ వార్షికోత్సవం (స్నాతకోత్సవం) ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో నగరంలోని పలువురు ప్రముఖులను సత్కరించారు. వారిలో మన శిష్టకరణ ప్రముఖులు, విజయవాడ వాస్తవ్యులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం (63/1979) ప్రథమ ఉపాధ్యక్షులు, కృష్ణాజిల్లా శిష్టకరణ సంఘం జనరల్ సెక్రటరీ, ప్రముఖ బిజెపి నాయకులు అయిన శ్రీ లయన్ బలివాడ శివకుమార్ పట్నాయక్ ని ఘనంగా సన్మానించేసి గౌరవించడం జరిగినది.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల లో పుస్తకావిష్కరణ





9-4-2023 నాడు తిరుపతి మహతి కళాక్షేత్రంలో శ్రీ శ్రీ కళావేదిక, ఇంద్రాణి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో (9-4-2023 & 10-4-2023 తేదీల్లో) జరుగుతున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో శ్రీకాకుళానికి చెందిన సాహితీ చైతన్య కిరణాలు సంస్థ వారి ప్రచురణ బ్రహ్మోత్సవ కవికిరణాలు కవితాసంకలనం పుస్తకం ఆవిష్కరణ జరిగినది. "బ్రహ్మోత్సవ కవి కిరణాలు" పేరిట శ్రీ వెంకటేశ్వరుని వైభవం పై రాసిన కవితా నీరాజనాల పుస్తకాన్ని శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కవిసమ్మేళనంలో, పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన శిష్టకరణ ప్రముఖులు "శరత్చవి" డబ్బీరు వెంకటరమణమూర్తి, డా. భోగెల ఉమామహేశ్వరరావు, పాలక దేవానంద్, తుంబలి పట్టాభిరాం, కరణం గిరిబాబు పాల్గొన్నారు. కవితాసంకలనం కోసం తమ చక్కని కవితలు అందించిన, కవిసమ్మేళనంలో పాల్గొని స్వీయకవితాపఠనం చేసిన మన శిష్టకరణకవులకు అభినందనలు తెలియజేద్దాం.





## ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ హ్యాండ్ బుక్ విడుదల



ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ హ్యాండ్ బుక్ 2023 -24ను ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి అనూష శశిధర్ పట్నాయక్, రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది శ్రీ ఎస్. ఎన్. కే. మహంతి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి, ఇతర నాయకులు శ్రీ వంతరం చంద్రమౌళి, శ్రీ హెచ్. ఎం. పాత్రో, తదితరులు ఆవిష్కరించినప్పటి దృశ్యం.

## రాబోయే సినిమాలలో నటీనటుల కోసం అన్వేషణ



1) మురళీకృష్ణ ఆర్ట్ క్రియేషన్ వారి "అక్షంతలు" మూవీ మన ఉత్తరాంధ్రలో తీయడం జరుగుచున్నది కాబట్టి ఎవరైనా ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు, 15 నుంచి 50 సంవత్సరాలు వాళ్లు బయోడేటా ఫొటోస్ పెట్టవచ్చు. కాంటాక్ట్ నెంబర్ 7854 972938 జ్యోతి పట్నాయక్. ఆసక్తి ఉన్నవాళ్లు ఈ నెంబర్ కి కాంటాక్ట్ చేయవలసిందిగా కోరుచున్నారు.

2) మేము ఒక తెలుగు సినిమా చేస్తున్నాం దానికి లేడీ విలన్ గా చేయడానికి మంచి ముఖ వర్చస్సు కలిగిన 35 ఏళ్ల లోపు మహిళ ఉంటే చెప్పాలని మరొక సందేశం వచ్చింది. ఈ నెలలో విజయవాడలో షూటింగ్ ప్రారంభం కానుంది. సంప్రదించవలసిన నంబర్ 9052530153.

## బదిలీ ఆయిన శిష్టకరణ ఉపాధ్యాయులకు గ్రామస్థుల సన్మానం



నరసాపురం యుపి పాఠశాలలో పనిచేసి ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

వీరిలో శ్రీ మణిపాత్రుని శ్రీనివాసరావు గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే ఆయన ఆదర్శమని నరసాపురం (శ్రీకాకుళం జిల్లా) సర్పంచ్ దుక్క భూషణ్‌రెడ్డి అన్నారు. నిత్యం పాఠశాలకు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేశారని అన్నారు.



నౌపడ హరిప్రభాకరరావు భార్య శ్రీమతి నౌపడ విజయభాస్కరమ్మ కూడా ఉపాధ్యాయురాలుగా చేసి బదిలీ అయిన సందర్భంగా ఆమెకు సన్మానం జరిగింది.

# సౌభ్రాతృత్వ పుట — ఆంధ్ర ప్రదేశ్



## "స్టెప్పింగ్ స్టోన్స్"




విశాఖపట్నంలో ఉంటున్న మన శిష్టకరణ ప్రముఖులు, ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకయిన ఇండియన్ బ్యాంకులో ఛీఫ్ మేనేజర్ (ఇండస్ట్రియల్ ఫైనాన్స్) గా సేవలందించి పదవీవిరమణ చేసిన శ్రీ రాజపాత్రుని రామకృష్ణ గారిని వారి నివాసంలో కలిసి వివిధ విషయాలను చర్చించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మాటలసందర్భంగా వీరు నేటి యువకుల గురించి ఇంగ్లీషులో రాసిన చక్కని పుస్తకం గురించి తెలిపారు. నేను చదవడం జరిగింది. ఎంతో బాగా రాశారు. ఆ పుస్తకం పేరు "Stepping Stones" ఇది ప్రతి విద్యార్థి, యువకుడూ తప్పకచదవాలి. వీరు ఇండియన్ బ్యాంకులో నా సహోద్యోగి అవడం నా అదృష్టం.

వీరు మన శిష్టకరణ ప్రముఖులు, కాకినాడ జిల్లాజడ్జి గా రిటైరయిన కీ.శే. రాజపాత్రుని నరసింహపాత్రో గారి అబ్బాయి.

చక్కని పుస్తకాన్ని రాసిన వీరికి అభినందనలు తెలియజేద్దాం.

*- నదాశివుని లక్ష్మణ రావు*

## దిగ్విజయముగా వివాహ పరిచయవేదిక



విశాఖపట్నంలో మన శిష్టకరణ బంధువుల ఉపయోగార్థం భారీ ఉచిత శిష్టకరణ వధూవరుల వివాహ పరిచయ వేదిక ను నిర్వహించినందుకు, సుమారు అర వెయ్యి మంది హాజరయిన ఈ వేదికలో 300 మందికి పైగా కొత్త వధూవరుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగినందుకు, అలాగే మార్చి నెల వరకు అందుకున్న 63 మంది వధువుల వివరాలు 158 మంది వరుల వివరాలతో పుస్తకాన్ని రిలీజ్ చేసి హాజరయిన అందరికి ఉచితంగా పంపిణీ చేసినందుకు మరియు హాజరుకాని వారి సమాచారం కోసం ఆ పుస్తకం పిడియఫ్ ను కూడా గ్రూపుల్లో పెట్టినందుకు, ఎక్కువమంది శిష్టకరణాలకు తెలిసి మంచి సంబంధాలు త్వరగా కుదిరి వివాహం శీఘ్రంగా అయే అవకాశం ఇచ్చినందుకు శ్రీ బలివాడ హరిబాబు గారికి మరియు విశాఖ శిష్టకరణ సంఘం, కంచరపాలెం కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలియజేద్దాం.

## స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో శ్రీ సత్యారావు



చైతన్య డిగ్రీ కళాశాల మరియు లయన్స్ క్లబ్ విశాఖపట్నం గాజువాక వారు సంయుక్తంగా నిర్వహించిన స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీ సింహాచలం గారు కిరణ్ కుమార్ గారు ప్రసంగించి చెత్త సేకరణలో సూచనలు సలహాలు పాటించాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లయన్ శ్రీధర్, లయన్ జయరాం, లయన్ M.L.K.N అచ్యుతరావు, లయన్ తెంటు సత్యనారాయణ, లయన్ బలివాడ సత్యారావు, లయన్ బాబూరావు పాల్గొన్నారు.

## హిరమండలం సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




శ్రీకాకుళంజిల్లా హిరమండలంపట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో శిష్ట కరణ సంఘం హిరమండలం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షులు ఆర్ గోవింద పట్నాయక్, ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ఎ. సురేష్, ఉపాధ్యక్షులుగా కె సంజీవరావు, ఎస్ రామశంకర్, ప్రధాన కార్యదర్శిగా కె గణేష్, సహాయకార్యదర్శిలుగా బి రామకృష్ణ, యు జయకృష్ణ, కో ఆర్డినేటర్ గా యు రాజేష్, కోశాధికారిగా కె వంశీ, ఆర్గనైజింగ్ కో సెక్రటరీలుగా సునీల్ పట్నాయక్, సిహెచ్ సాయి, లీగల్ ఎడ్వైజర్ గా ఎన్ ఆనందరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు సభ్యులుగా ఎస్ నాగేశ్వరరావు, డబ్బీరు కృష్ణ, ఎస్ నగేష్, బి జగన్, ఎస్ దుర్గాప్రసాద్, ఆర్ తంబి, సిహెచ్ చైతన్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎ సురేష్ మాట్లాడుతూ, సంఘ సభ్యులంతా ఐక్యంగా ఉంటూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామనితెలిపారు. 16-4-2023 ఆదివారంనాడు సంఘ సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించి సంఘ పటిష్టత, భవిష్యత్తు ప్రణాళిక తదితర అంశాలపై చర్చిస్తామని చెప్పారు.

## మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ చే సినీ గాయకుల ఎంపిక











ప్రముఖ సినీ ఆర్ట్ డైరెక్టర్ మణిపాత్రుని నాగేశ్వరరావు స్థాపించిన మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ సంస్థ ద్వారా సరిగమపదనిస సుస్వరాల ఎంపిక పాటల పోటీని ఇటీవల తెలుగు నూతన సంవత్సరాది సందర్భంగా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ చిత్ర దర్శకులు, నటులు, రచయిత ఎస్ఎస్ పట్నాయక్, చిత్ర గేయ రచయిత, నటులు బానంగి సురేష్ కుమార్ గారు హైదరాబాదు నుండి హాజరు కాగా స్థానిక సంగీత కళాకారుని తేజలక్ష్మీ గారు ఒక న్యాయ నిర్ణయతగా హాజరయ్యారు. మన ఉత్తరాంధ్ర పాటల రచయితలు బానంగి సురేష్ గారు మరియు డబ్బిరు గోవిందరావు గారు రాసినటువంటి పద్మశ్రీ చిత్ర పాటల ప్రదర్శనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇదే వేడుకగా అదే వేదికపై ఇతర భాషల్లో విడుదలకు సన్నాహాలు జరుపుకుంటున్న పద్మశ్రీ చిత్ర తమిళ ట్రైలర్ ఆవిష్కరించడం జరిగింది. పశ్చాత్తాపానికి, పరివర్తనకు మించిన ప్రాయశ్చిత్తం లేదని తెలిపే కాన్సెప్ట్ తో ఇటీవల తెలుగులో విడుదలై అర్థ శత దినోత్సవం జరుపుకొని, ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఫిలిం ఫెస్టివల్ లో ది బెస్ట్ స్క్రీన్ ప్లే రైటర్ గా ఈ చిత్ర దర్శకుడు ఎస్ఎస్ పట్నాయక్ అందుకున్నారు. ఎస్ ఎస్ పట్నాయక్ శ్రీకాకుళం జిల్లా వాస్తవ్యుడు అవ్వడం మరియు ఈ పాటల పోటీకి ఆయన కూడా ఒక గెస్ట్ గా రావడం ఆనందంగా ఉందని ప్రముఖ విద్యావేత్త రిటైర్డ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ బలివాడ మల్లేశ్వరరావు గారి తో పాటు స్థానికులు ఎస్ ఎస్ పట్నాయక్కు అభినందించారు! శ్రీకాకుళం నగరంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం చేయడం మన పాత్ర నాగేశ్వరావు గారికి సాధ్యమని ఎస్ఎస్ పట్నాయక్ కొనియాడారు. ఈ కార్యక్రమ అనంతరం పార్టిసిపెంట్స్ కు సర్టిఫికెట్లు మెమెంటోళ్లతో పాటు వచ్చిన అతిథులకు సన్మాన సత్కారాలతో జ్ఞాపకం అందించి గౌరవించింది మణిపాత్రుని క్రియేటివ్ అకాడమీ!

## మణిపాత్రుని క్రియేటివ్ అకాడెమీ లలితకళలలో వేసవి శిక్షణాతరగతులు



- సమ్మర్ హాలిడేస్ లో ఆసక్తిగల మీ పిల్లలను జాయిన్ చేయండి (పెద్దలు, యువకులు కూడా చేరవచ్చును).
- కీబోర్డు, గిటార్, తబలా, డోలక్, డప్పు, డ్రమ్స్, గాత్రం లలో శిక్షణా తరగతులు. చిత్రలేఖనం, స్కెచ్చింగు, వాటర్ కలర్, ఆయిల్ పెయింటింగ్, కార్టూన్ డ్రాయింగ్ లో శిక్షణతరగతులు. సినీ డైరెక్షన్, యాక్టింగ్, స్క్రిప్టు రైటింగు, మేకప్, ఎడిటింగ్ లలో శిక్షణాతరగతులు.
- మీరు ఆసక్తిగలవాటిలో చేరగలరు.
- అతితక్కువ ఫీజులు.
- అడ్మిషన్ ఫీజు రూ 500/-.
- డ్రాయింగు మొ. వాటిలో శిక్షణకు నెలకు రూ 500/-ఫీజు.
- కీబోర్డు గాత్రం వాటిలో శిక్షణకునెలకు రూ 1000/-ఫీజు చెల్లించవలెను.
- శ్రీకాకుళం పట్టణంలోని వారికి మాత్రమే.
- స్థలము: ఆదిత్యనగర్ కాలనీ, అరసవల్లి, శ్రీకాకుళం.
- వివరాలకు... 8639602113.

# సౌభ్రాతృత్వ పుట — ఆంధ్ర ప్రదేశ్



## సీతమ్మధార అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు

విశాఖపట్నంలోని రామాటాకీస్ జంక్షన్ లోఉన్న ఓ ప్రైవేటు కార్యాలయం ఆవరణలోగల హాలులో సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

ఏకగ్రీవంగా సాగిన ఈ ఎన్నిక ప్రక్రియలో గౌరవాధ్యక్షులుగా శ్రీ తుంబలి ప్రసాదరావు, అధ్యక్షులు గా శ్రీ గొడబ గౌరి ప్రభాకర్ దాస్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కోటిపాం రామశంకర రావు, కోశాధికారిగా శ్రీ చౌదరి రమేష్ గరియు కన్వీనర్ గా శ్రీ సాలూరు మోహన్ రావు ఎన్నికవడం జరిగింది.

సంపూర్ణ కార్యవర్గం జాబితాను త్వరలో విడుదల చేస్తామని నూతన అధ్యక్షులు ప్రభాకర్ దాస్ గారు తెలియజేసారు.

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్ కార్యవర్గం

గౌరవ అధ్యక్షులు
శ్రీ తుంబలి ప్రసాద రావు
అధ్యక్షులు
శ్రీ గొడబ గౌరి ప్రభాకర్ దాస్
ప్రధాన కార్యదర్శి
శ్రీ కోటిపాం రామశంకర రావు
కోశాధికారి
శ్రీ చౌదరి రమేష్
కన్వీనర్
శ్రీ సాలూరు మోహన రావు
సహాధ్యక్షులు
శ్రీ గుమ్మ గాంధీ కృష్ణ
ఉపాధ్యక్షులు
శ్రీ ఎం హెచ్ ఎస్ వి ప్రసాద రావు
ఆర్గనైజింగ్ కార్యదర్శి
శ్రీ బలివాడ గోపీనాథ్



సహ కోశాధికారి
శ్రీ సదాశివుని శ్రీనివాస రావు
కార్యదర్శి (సాంస్కృతిక వ్యవహారాలు)
శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్
కార్యదర్శులు
శ్రీ ఆర్. వి . రవికుమార్
శ్రీ డబ్బీరు సత్యప్రసాద్
శ్రీ బలివాడ సుందరేశ్వర రావు
సంయుక్త కార్యదర్శులు
శ్రీ కోటిపాం శ్రీనివాస రావు
శ్రీ కరకవలస సూర్యప్రకాశరావు
శ్రీ భాసూరు కిషోర్ (పిఆర్ఓ)

కార్యవర్గ సభ్యులు
శ్రీ వై ఎస్ సి పాత్రుడు
శ్రీ వాడాడ శ్రీనివాస పాత్రో
శ్రీ రావువల్లి శ్రీనివాస రావు
మహిళా విభాగం
కార్యనిర్వాహక అధ్యక్షులు
శ్రీమతి బగ్గాం గుణవతి సురేంద్రనాథ్
కన్వీనర్
శ్రీమతి నరశిపురం రాధారాణి
ఉపాధ్యక్షులు
శ్రీమతి తుంబలి జానకీ దేవి
సంయుక్త కార్యదర్శి
శ్రీమతి సాలూరు అరుంధతి
కార్యవర్గ సభ్యులు
శ్రీమతి భాసూరు రేణుక
శ్రీమతి సదాశివుని వసుంధర

## శిష్టకరణ ఐక్యవేదిక, ఫౌండేషన్ చే బిజినెస్ సెమినార్



అంబేద్కర్ జయంతి నాడు విశాఖపట్నంలోని శిష్టకరణం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బిజినెస్ రంగంలో నూతనంగా బిజినెస్ ప్రారంభించాలనుకునే వారికి అవసరమయ్యే మెలుకువలు సలహాలు సూచనలు ప్రాజెక్ట్ రిపోర్ట్ ఏ విధంగా తయారు చేయాలి అనే వివిధ అంశాలతో కూడిన ఒక సెమినార్ను నిర్వహించారు. దీనికి హైదరాబాదు నుండి విచ్చేసిన శిష్టకరణ ఐక్యవేదిక వ్యవస్థాపక సభ్యులు లో ఒకరైన శ్రీ మంత్రి నరసింహ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సెమినార్ ని నిర్వహించారు.

ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ఔత్సాహితులైన నిరుద్యోగ యువకులు ఈ సెమినార్ కి హాజరై కొత్త బిజినెస్ ప్రారంభించడానికి అవసరమైన సలహాలు సూచనలను నరసింహారావు గారి ద్వారా తెలుసుకున్నారు. ఇకనుండి నెలకు ఒకసారి శిష్టకరణం ఫౌండేషన్ ఆఫీసులో నిరుద్యోగులకు ఉపయోగపడే వివిధ అంశాలపై సెమినార్లు వర్క్ షాప్లు నిర్వహిస్తామని మానాపురం సురేష్ తెలియజేశారు.

## ఓబిసి సాధనకు సహకరించండి – వెంకయ్య నాయుడు కి వినతి



విద్య, ఉద్యోగ, రాజకీయంగా వెనుకబడిన శిష్టకారణాలను కేంద్ర బిసి జాబితాలో చేర్పించేందుకు సహకరించాలని ఏపి శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు కు విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా వెంకయ్య నాయుడు గౌరవ ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు గృహంలో తేనీటి విందు ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా శిష్ట కరణ సంఘ నాయకులు ఆయనకు కలిసి వినతి పత్రం అందించారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమామహేశ్వరరావు దీర్ఘకాలికంగా అపరిష్కృతం గా ఉన్న ఈ సమస్య కారణంగా శిష్టకరణ యువత చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకయ్య నాయుడుగారు కేంద్ర గ్రామీణశాఖ మంత్రి గా వున్నప్పుడు, గౌరవ ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి దృష్టికి పరిష్కారం కోరుతూ గతంలో వినతి పత్రం సమర్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నేషనల్ బిసి కమీషన్, కేంద్ర న్యాయశాఖ కు తమ సిఫార్స్ ద్వారా ఓ బీ సి సాధన కు పరిష్కారం లభిస్తుందని ఆశ పడుతున్నామన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), కోశాధికారి ఉరిటి కిరణ్, పట్టణ ఉపాధ్యక్షులు పెదపెంకి శ్రీరామ్ కుమార్, బోగెల ఉమామహేశ్వరరావు, రాజకీయ జాతీయ ప్రతినిధి నౌపడ సత్యన్నారాయణ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం శిష్టకరణ సంఘం ఎన్నికలు



విజయనగరం ఆర్టీసి కంప్లెక్స్ దగ్గర అమర్ భవన్ లో జిల్లా శిష్టకరణ సంఘం ఎన్నికలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వరరావు గారు ముఖ్య అతిథి గా హాజరు కాగా, సీనియర్ నాయకులు, ఎన్నో ఏళ్ళు శిష్టకరణ సంఘాలలో పనిచేసి తమ అనుభవాలు జోడించి శ్రీ సింగుమహంతి మురళి భగవాన్ లాంటి పెద్దల ఎదుట, ఎన్నికల అధికారులుగా శ్రీ సిహెచ్ త్రినాద్ ప్రసాద్ గారు, శ్రీ మల్లేశ్వరరావు గారు వ్యవహరించగా రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ బగ్గాం సుధాకర్ అన్ని తామై ఈ ఎన్నికలలో పూర్తి బాధ్యతలు తన పర్యవేక్షణలో, నిర్వాహణలో భాగస్వామ్యమై, విజనగరం జిల్లా లో అన్ని ప్రాంతాల శిష్టకరణ సంఘం ప్రతినిధుల ఆమోదం తో జిల్లా గౌరవ అధ్యక్షులుగా శ్రీ రేగులవలస ఆనంద్ పట్నాయక్, జిల్లా అధ్యక్షులుగా శ్రీ మరొండపట్నాయకుని గౌరీశ్వర రావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రేగ సురేష్, కోశాదికారిగా శ్రీ వాండ్రంగి వెంకటేష్ గారు, జాయింట్ సెక్రటరీగా శ్రీ పట్నాయకుని మోహన్ తో పాటు సంపూర్ణ కార్యవర్గం ఎన్నిక కాబడింది.

వీరికి 'లేఖ' అభినందనలు.

# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్



## భిలాయ్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

భిలాయి-చరోడా యొక్క శిష్టకరణం వారు 30.03.2023 నుండి 03.04.2023 వరకు చరోడా-భిలాయ్‌లో రామనవమిని ఘనంగా జరుపుకున్నారు.

స్వామి వారి కల్యాణం, పట్టాభిషకం, అన్నదానం వంటి వివిధ కార్యక్రమాలతో, ఐదు రోజుల స్వామివారి ఉత్సవాలను ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం అధ్యక్షుడు శ్రీ. నాగుమంత్రి మహేశ్వర్ ఏర్పాటు చేసి నిధులు సమకూర్చారు.

దుర్గ్-భిలాయ్-చరోడా నుండి పెద్ద సంఖ్యలో శిష్టకరణములు కార్యక్రమానికి హాజరయ్యారు మరియు భగవాన్ రామ-సీత ఆశీర్వాదం కోరారు. రామనవమి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం ప్రధాన కార్యదర్శి శ్రీ లంబురు శ్రీనివాస శ్రీ ఎన్ మహేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

















## పాటల పల్లకీ సీజన్ 3: రాయ్‌పూర్‌లో జరిగిన లైవ్ మ్యూజికల్ షో



పాటల పల్లకీ సీజన్ 3 రమణీయంగా జరిగింది. రాజధాని రాయ్‌పూర్‌లోని గుజరాతీ పాఠశాలలో తెలుగు సంఘం సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. పాటలు పల్లకి రాయ్‌పూర్‌లోని తెలుగు గాయకులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలని కలలు కన్న శ్రీ రాళ్లపల్లి మురళి యొక్క ఆలోచన. శ్రీ డి.నగేష్ గారు ఇంకా చాలా మంది ఈ ప్రవాహంలో చేరారు, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వెలుపల అనేక మంది ప్రతిభావంతుల చల్లని జల్లులను ఆస్వాదించే సమయం ఆసన్నమైంది. చాలా మంది ప్రతిభావంతులు తమ ప్రతిభను ప్రదర్శించారు. లైవ్ మ్యూజిక్ షో పాటల పల్లకీని ఆస్వాదించడానికి నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చారు. ప్రతిభావంతులైన గాయకులు ఆసక్తిగల ప్రేక్షకులను అలరించారు.













## ఎస్.ఇ.సి రైల్వే రాయ్‌పూర్ ద్వారా శ్రీమతి జగదీశ్వరి పట్నాయక్ కు సత్కారం

రాయ్‌పూర్‌లోని డి ఆర్ ఎమ్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ సి ఇ ఆర్, రాయ్ పూర్ (సిజి) , సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్స్ ఆఫీస్, ఫైనాన్స్ విభాగంలో అకౌంట్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీమతి జగదీశ్వరి పట్నాయక్ కు ఎడిఆర్ఎం రాయ్‌పూర్ ద్వారా సత్కరించారు. అలాగే అన్ని డిపార్ట్‌మెంట్ సభ్యులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గానం, హస్తకళల ప్రదర్శనలో ఆమె ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలోని కొన్ని ఫోటోలు ఇక్కడ ఉన్నాయి.






## తెలుగు సంక్షేమ సంఘం, రాయ్‌పూర్ ద్వారా శ్రీరామ నవమి ఉత్సవాలు

రాయ్‌పూర్ రైల్వే కాలనీలో శ్రీరామ నవమి ఉత్సవాలను మన శిష్టకరణం శ్రీ డబ్బిరు ప్రభాకర్ రావు కోశాధికారిగా నిర్వహిస్తున్న తెలుగు సంక్షేమ సంఘం ద్వారా రైల్వే ఇన్‌స్టిట్యూట్ WRS కాలనీలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.





# సౌభ్రాతృత్వ పుట — ఏ. ఐ. పి. ఎస్. కే. ఏ.

## ఏ.ఐ.పీ.ఎ్స.కే. లో సింగర్ ఆఫ్ ది మంత్ అవార్డు

అఖిలభారత ప్రవాసాంధ్ర శిష్టకరణ అసోసియేషన్ నిర్వహించిన సింగర్ ఆఫ్ ది మంత్ కార్యక్రమం అన్ని వాట్సఅప్ గ్రూపుల్లో సందడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మార్చి 16 2023న శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు గారు ప్రారంభించారు. ఆసక్తి కలిగిన గాయని గాయకుల్ని తమ పాట యొక్క వీడియో రికార్డింగ్స్ ని ప్రతి గురువారం పంపించవలసిందిగా కోరారు. ఎంతోమంది శిష్ఠ కరణ సభ్యులు ఆసక్తితో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా మరి ఎందరో ఉత్సాహవంతమైన ఈ గాయని గాయకులకి ప్రేరణస్తూ ఉత్సాహపరుస్తూ ప్రోత్సహించారు. మూడు ఎపిసోడ్లు వారానికి ఒకటి చొప్పున నిర్వహించిన తర్వాత ఏప్రిల్ 6, 2023 న చివరి ఎపిసోడ్ నిర్వహించారు. ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా ఫలితాలు ఏప్రిల్ 14వ తేదీన ప్రకటించారు. అంతేకాకుండా గాయని గాయకులందరికీ ఏప్రిల్ 16వ తేదీన సర్టిఫికెట్లను వాట్సప్ ద్వారా అందించారు.

హిందీ పాటలు విభాగంలో ఉత్తమ గాయనిగా రాయపూర్ వాస్తవ్యులు శ్రీమతి ఆర్తి పట్నాయక్, మరియు తెలుగు పాటలు విభాగంలో ఉత్తమ గాయకులుగా భిలాయి వాస్తవ్యులు శ్రీ లంబూరు శ్రీనివాస్ గారు ప్రకటింపబడ్డారు. ఇవి కాకుండా అభినందన పత్రాలను మరో ఎనిమిది మంది గాయని













గాయకులకు అందించారు. మిగిలిన 12 మంది గాయని గాయకులకు పాల్గొన్నందుకుగాను సర్టిఫికెట్లను అందించారు. మొత్తం 22 మంది గాయని గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తమ సభ్యులు అయినా శ్రీమతి ఆర్తి పట్నాయక్ మరియు శ్రీ లంబూరు శ్రీనివాస్ విజేతలుగా నిలిచినందుకు మరియు శ్రీమతి వందన ఆదివిష్ణు అభినందన పత్రం అందుకున్నందుకు లేఖ గర్విస్తుంది. లేఖ వీరందరినీ అభినందిస్తూ ఇంకా మరెన్నో కార్యక్రమాలు ఇలా నిర్వహిస్తూ ఉంటారని ఆశిస్తుంది.































## ఏఐపీఎ్సకేలో సింగర్ ఆఫ్ ది మంత్ అవార్డు













'సాహిత్య వేదిక', 'వనితావేదిక'లలో తరచూ జరిగే, చిత్రాలు కథావిషయంగా కవితలు వ్రాసే, చిత్ర కవితలు కార్యక్రమానికి ఈ క్రింది చిత్రాలను ఎంపిక చేసారు.

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## సహృదయ సాహితి కార్యవర్గం లో కలం హితులు

విశాఖపట్నం లోని ప్రముఖ సాహితీ సంస్థ సహృదయ సాహితి యొక్క నూతన కార్యవర్గం ఎంపిక జయప్రదంగా జరిగినది. ప్రస్తుతం సంస్థ అధ్యక్షులు గా కొనసాగుతున్న మన శిష్టకరణ సాహితీవేత్త, సాహితీసేవకులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు మరలా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కార్యవర్గంలో మన శిష్టకరణ కవులు శ్రీ కుప్పిలి భీమేశ్వరరావు గారు మరియు శ్రీ పట్నాయకుని రామకృష్ణారావు (రామతాత) గార్లని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## సికింద్రాబాద్ లో శ్రీకాంత్ కు నంది అవార్డు

"హరి హర కళా భవన్, సికింద్రాబాద్ లో GCS వల్లూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన స్పెషల్ బంగారు నంది అవార్డు ఫంక్షన్ లో నాకు కవి, రచయిత, సంఘసేవాకులు గా గుర్తించి స్పెషల్ బంగారు నంది అవార్డు ను నగర ప్రముఖులు చేతిమీదగా బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి, నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ మోహన్, జిల్లా జడ్జి శ్రీ మధుసూధన్, ఫౌండేషన్ అధినేత శ్రీ శ్రీనివాస రాజు, నగర ఏసిపి ఇంకా నగర ప్రముఖులు, కార్పొరేటర్లు చాలా మంది హాజరయ్యారు.



వేదికమీద సమాజంలో తల్లి తండ్రుల ఆవశ్యకత గురించి కవిత ను వినిపించాను. అందుకు సభ అంతా దద్దరిల్లేలా కరతాళ ధ్వనులతో ప్రశంశలు, అభినందనలు తెలియజేశారు"

*- డా. డబ్బీరు శ్రీకాంత్ (సహజ కవి)*

## చిత్రకవితలు

ఏప్రిల్ నెలలో కలం స్నేహితులు నిర్వహించిన చిత్ర కవితలు కార్యక్రమాలలో ఈ క్రింది చిత్రాలను ప్రస్తుతించారు.








## శ్రీ శ్రీ క్విజ్ లో ద్వితీయ విజేత గ శ్రీ ప్రభాకర్



విశాఖ రసజ్ఞ వేదిక సంస్థ ప్రతినిధుల ద్వయం డాక్టర్ డి.వి.సూర్యారావు, మేడా మస్తాన్ రెడ్డిల నేతృత్వంలో 25-4-2023, మంగళవారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో శ్రీశ్రీ జీవితం మరియు సమగ్ర సాహిత్యం పై రాత పరీక్ష (క్విజ్) జరిగింది. రెండు విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీ పరీక్షలో సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతికి బి.మణినాగేంద్రరావు ఎంపిక అయ్యారు. ద్వితీయ బహుమతికి శేఖరమంత్రి ప్రభాకరరావు ఎంపిక అయ్యారు.

విజేతలకు నగదు బహుమతులను ఈ నెల 30 తారీఖున AMCOSA హాలులో సాయంత్రం 5.30 గంటలకు జరగబోయే శ్రీ శ్రీ జయంతి వేడుకలో అతిథుల చేతుల మీదుగా అందజేస్తామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గండికోట రఘురామారావు ఒక ప్రకటనలో తెలిపారు.



# సౌభ్రాతృత్వ పుట — వ్యవస్థాపక సీమ

## శ్యామ్ పాత్రో, హర్వార్డ్ బిజినెస్ స్కూల్ లో గర్వించదగ్గ శిష్టకరణం




ఇన్ క్లూజివ్ ఫైనాన్స్ లో స్ట్రాటజిక్ లీడర్ షిప్ ప్రోగ్రామ్ కు హర్వార్డ్ బిజినెస్ స్కూల్ ద్వారా ఆహ్వానించి నామినేట్ అయిన శ్రీమతి రాజకుమారి పాత్రో (ఆల్ ఇండియా శిష్టకర్ణం అసోసియేషన్ - లేడీస్ వింగ్ అధ్యక్షురాలు) మరియు స్వర్గీయ శ్రీ వై.ఎస్.ఎన్ పాత్రో యొక్క గర్వించదగిన కుమారుడు శ్రీ శ్యామ్ పాత్రో కు 'లేఖ' అభినందనలు. ప్రపంచవ్యాప్తంగా తదుపరి తరం సమ్మిళిత ఆర్థిక నాయకులను రూపొందించడం మరియు సమ్మిళిత ఫైనాన్స్ లో కీలక సమయంలో వ్యాపార వ్యూహం మరియు నిర్వహణలో అగ్రశ్రేణి ఆలోచనాపరులతో సమావేశం కావడమే ఈ కార్యక్రమం లక్ష్యం. 30 దేశాల నుంచి షార్ట్ లిస్ట్ చేసిన 60 మంది నేతల్లో శ్యామ్ ఒకరు.




2019లో దుబాయ్ లో జరిగిన గ్లోబల్ ప్లాట్ఫారం లో శ్యామ్ కు 'ఔట్స్టాండింగ్ లీడర్షిప్ అవార్డు' లభించింది. అతను ఫ్రాంక్లిన్ కోవీ చే సర్టిఫైడ్ లీడర్ మరియు సర్టిఫైడ్ SPM (సోషల్ పెర్ఫార్మెన్స్ మేనేజ్ మెంట్) ఛాంపియన్ కూడా. మైక్రో క్రెడిట్ అల్గారిథమ్స్ ఆధారంగా డిజిటల్ పేమెంట్స్, క్రెడిట్ రిస్క్ స్కోర్ పై ఆయన చేసిన అసాధారణ కృషికి గాను ఆయనకు 'ట్రయల్బ్లేజర్' అనే బిరుదు లభించింది. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ మైక్రోఫైనాన్స్, ఫిన్టెక్స్, మైక్రోఎంటర్ప్రైజస్ లో మంచి పేరు తెచ్చుకున్నారు.



అతని వృత్తిపరమైన నిమగ్నత కార్యక్రమాలు, పని చేసే చోట ఇంక్లూజన్ ను ప్రోత్సహించి, ఉద్యోగి మరియు యజమాని కేంద్రీకృత విధానాల మధ్య స్పష్టమైన సమతుల్యతకు ప్రశంసలు పొందాయి. జీపీటీడబ్ల్యూ (గ్రేట్ ప్లేసెస్ టు వర్క్) సర్టిఫికేషన్ కోసం తన కంపెనీకి నాయకత్వం వహించారు. శ్యామ్ ప్రస్తుతం నేషనల్ హెడ్ - వ్యవస్థాగతంగా ముఖ్యమైన ఎన్బిఎఫ్సి - ద్వార కెజిఎఫ్ఎస్లో మైక్రో ఎంటర్ప్రైజెస్ విభాగం. శ్యామ్ ఐఐఎఫ్ఎం-భోపాల్ నుంచి ఎంబీఏ చేశారు. భోపాల్ లోని ఐఐఎఫ్ ఎం నుంచి ఎంబీఏ చేసిన ఆయన డేటా సైన్స్, డిజిటల్ పేమెంట్స్, రిస్క్ మేనేజ్ మెంట్ లో అక్రిడిటేషన్లు, సర్టిఫికేషన్లు పొందారు.
















## రెటోస్ – ఉద్యోగవకాశం




## ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం కోసం పలు పట్టణాల్లో కార్యక్రమాలు



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | జ్యోతిర్మయి |
| ఇంటిపేరు | భాసురు |
| తండ్రి పేరు | రమణమూర్తి |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 3-Nov-1992 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం అడ్వర్టైజింగ్ ఏజెన్సీ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | హైదరాబాద్ మాత్రమే ఉద్యోగం, డిగ్రీ పైన, |

| | |
|---|---|
| పేరు | ప్రియాంక దీప్తి |
| ఇంటిపేరు | రఘుమాహంతి |
| తండ్రి పేరు | జవహర్ |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 24-Jan-1997 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.ED |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | రోషిణి పట్నాయక్ |
| ఇంటిపేరు | పోలాకి |
| తండ్రి పేరు | కృష్ణ పట్నాయక్ |
| గోత్రం | శ్రీవాత్సవ |
| పుట్టిన తేది | 24-Feb-1993 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వ సేవ DRDO |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | వెల్ సెటిల్ద్ కుటుంబం, పాన్-ఇండియా, |



| | |
|---|---|
| పేరు | ఎం.పి.శ్రీధర పట్నాయక్ |
| ఇంటిపేరు | మార్కొండపట్నాయకుని |
| తండ్రి పేరు | ఎం.విశ్వేశ్వరరావు పట్నాయక్ |
| గోత్రం | కౌండిల్య |
| పుట్టిన తేది | 30-Jun-1986 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి కళ్యాణ్ కాలేజ్ |
| పనిచేసే స్థలం | భిలై |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా, ఇంటర్ పైన, స్నేహపూర్వక |

| | |
|---|---|
| పేరు | విశ్వనాథ్ కార్తీక్ |
| ఇంటిపేరు | ఉరిటి |
| తండ్రి పేరు | ఉరిటి రామానంద |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 29-Nov-1996 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5'10" |
| రంగు | |
| వృత్తి | ప్రై. ఉద్యోగి టెన్ప్లారెంట్ జ్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | హరి కృష్ణ రావు |
| ఇంటిపేరు | రాజపాత్రుని |
| తండ్రి పేరు | స్వర్గీయ శివ శంకర్ రావు |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 4-Feb-1982 |
| నక్షత్రం | మృగశిర |
| ఎత్తు | 6' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | M.COM |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం |

| | |
|---|---|
| పేరు | జీవన్ కిఆర్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బిత్రా |
| తండ్రి పేరు | బిత్రా రంగారావు పట్నాయక్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25-Aug-1988 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఎయిర్ క్రాఫ్, మెయింటెనెన్స్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MSW |
| ప్రాధాన్యత | ఒరిస్సా ఊరు & మాట, డిగ్రీ పైన, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | జితేంద్ర కుమార్ |
| ఇంటిపేరు | బహదూర్ధా |
| తండ్రి పేరు | బి.ఉమా మహేశ్వరరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 6-Sep-1984 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి టాటా స్టీల్ (జెసిఎపిపిఎల్) |
| పనిచేసే స్థలం | జంషెడ్పూర్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | పుట్టుక :-"85-" 89, పాన్-ఇండియా, |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికి. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## కోడిఈక పై అద్భుత కళాచిత్రం

శ్రీ వాడాడ రాహుల్ పట్నాయక్ కోడి ఈకపై గీసిన కోదండరాముడి పట్టాభిషేకం చిత్రం అందరినీ ఆకట్టుకుంది. శ్రీరామ నవమి పురస్కరించుకొని నాలుగు అంగుళాల కోడి ఈకపై మూడు గంటలపాటు శ్రమించి కళ్లకు అద్దినట్లు ఈ ఘట్టాన్ని గీశారు. లేఖ అభినందనలు.




## అష్టోత్తర రామ నామ చిత్రకళ

అష్టోత్తర నామాలతో శ్రీరాముని చిత్రం అందరినీ ఆకట్టుకుంది. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాల్టీ గేదెలవానిపేటకు చెందిన కవి, రచయిత శ్రీ కుప్పిలి వెంకట రాజారావు శ్రీరామ నవమి సందర్భంగా 108 అష్టోత్తర నామాలతో శ్రీరాముని చిత్రాన్ని వేశారు.

ఈ సందర్భంగా ప్రజలకు ముందుగా శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ఈ చిత్రం చక్కర్లు కొడుతోంది.




## చి. గాయత్రి పెన్సిల్ తో గీసిన చిత్రకళ

చిరంజీవి గాయత్రి కాశీమహంతి అందంగా, సృజనాత్మకంగా,ఆకర్షణీయంగా పెన్సిల్ తో గీసిన స్కెచ్ లు ఆమె కళానైపుణ్యానికి నిదర్శనాలు. 'లేఖ'ఆమె కళా నైపుణ్యాన్ని అభినందిస్తూ తన సంతోషాన్ని వ్యక్తపఱచుతున్నది. గాయత్రి శ్రీ. కె.సూరి (మేఘవరం) గారమ్మాయి, 9 వ తరగతి విద్యార్థిని.















## ఇషా రాణి కళాఖండాలు

చత్తీస్ గఢ్, రాయ్ పూర్ కు చెందిన బి.ఇషా రాణి పట్నాయక్ కళాఖండాలని 'లేఖ' మీ ముందుకు ఆనందంగా తెస్తున్నది.












# ప్రతిభాస్థలి

## చి. నేక్షిత నాట్య కౌశల్యం ప్రశంసనీయం



చిత్తూరు పట్టణం లో, గిరింపేట వాస్తవ్యులు కుమార్, కరణం విమల దంపతుల కుమార్తె చిరంజీవి నేక్షిత స్థానిక కస్తూరిబ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నది. చదువు తో పాటు నృత్యం అంటే ఇష్టపడే నేక్షిత సంగీతం కూడా నేర్చుకొంటూ అన్నింటిలో రాణిస్తోంది. ఇప్పటివరకూ దాదాపు నూట ఎనభై కి పైగా నృత్య ప్రదర్శనలు ఇచ్చింది. తెలుగు వారు ప్రతిష్టాత్మకంగా భావించే విజయవాడ (నంబూరు) బాలోత్సవ్ లో 2019 లో ప్రథమ బహుమతి సాధించింది.

కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో ప్రతిసంవత్సరం పాల్గొని అలరిస్తోంది. అభినయ ఆర్ట్స్ తిరుపతి వారు నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పలుమార్లు గెలుపొందింది. కళా తరంగిణి సంస్థ, ప్రజాహిత సేవా సంస్థల ద్వారా, పురస్కారాన్ని అందుకున్నది. విజయవాడ లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల లో తన నృత్యము తో అందరినీ ఆకట్టుకుంది. మచిలీపట్నం లో కృష్ణా జిల్లా రచయితల సంఘం స్వర్ణోత్సవం లో అలరించింది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభలో, పారిశ్రామిక మంత్రి అమరనాథరెడ్డి కూడా నేక్షిత నృత్యాన్ని మెచ్చుకొన్నారు. నగదు బహుమతి కూడా ఇచ్చారు. పలువురు నాయకులు, అధికారులు, సంస్థల నుంచి ప్రశంసలు, నగదు పురస్కారం లభించింది. చిత్తూరు జిల్లా మాజీ కలెక్టర్ ప్రద్యుమ్న చేతుల మీదుగా రెండు మార్లు, మాజీ ఎమ్మెల్యే సత్య ప్రభ, పలమనేరు ఎమ్మెల్యే చేత సన్మానం పొందింది. రామచంద్ర రెడ్డి దగ్గర చిత్రలేఖనం లో శిక్షణ తీసుకుంటూ, మెరుగులు దిద్దుకుంటోంది. భవిష్యత్తులో బాగా చదువుకుని పోలీసు అధికారి కావాలన్నది తన ఆశయం. తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహం తో తను తన లక్ష్యాన్ని సాధించేందుకు సిద్ధంగా ఉంది. తనను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసింది.





## చి. నందిని గీసిన అద్భుత స్కెచ్ లు











చిరంజీవి నందిని గీసిన చిత్రాలు అద్భుతంగా వున్నాయి. ఈ అమ్మాయి 9 వ తరగతి విద్యార్థిని. నందిని కొండవలస వెంకటరమణ గారమ్మాయి. శ్రీ కె. వెంకటరమణ గారు రాయపూర్ కోర్టులో అడ్వకేట్ గా పనిచేస్తున్నారు. శ్రీ కె. వెంకటరమణ గారు కీ.శే. శ్రీ గణపతి రావుగారి కుమారుడు. గణపతి రావుగారు మనందరికీ బాగా తెలిసిన కొండవలస శ్రీనివాస్ రావుగారి (రాయపూర్) కజిన్.



## బేబీ తన్వీ దేవి సూపర్ కళాత్మక నైపుణ్యాలు









6వ తరగతి చదువుతున్న విద్యార్థిని తన్వి నాగుమంత్రి, చాలా లేత వయస్సులోనే అందమైన కళాత్మక చిత్రాలను గీశారు. గర్వించదగిన తల్లి తన నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. శిష్టకరణం సంఘం అటువంటి ప్రతిభను చూసి గర్విస్తోంది. ఆమె ఒడిశాలోని ఢెంకనల్ నివాసి.

# ఆరోగ్యమస్తు

## వేడిని జయించండి – వేసవిలో సురక్షితంగా ఉండండి!

ఇది ఇప్పుడు హాట్ సమ్మర్ సీజన్,

ఏప్రిల్-మే-జూన్ కాలం,

వేడిని అధిగమించి సురక్షితంగా ఉండండి!!!

మనందరికీ చాలా విషయాల గురించి తెలుసు, కానీ వాటిని అమలు చేయడాన్ని మిస్ అవుతున్నాం. 'లేఖ' వద్ద మేము మా పాఠకుల ప్రయోజనం కోసం రిమైండర్ నోట్‌గా కొన్ని చిట్కాలను ఏకీకృతం చేస్తున్నాము.

**1. వడదెబ్బ నుండి నిరోధించడానికి కూల్ డ్రింక్ -**






రూహ్-అఫ్జా షర్బత్, టేస్ట్ ఆఫ్ ది ఈస్ట్, రోజ్ ఫ్లేవర్డ్ డ్రింక్ 'హమ్‌దార్డ్' ద్వారా విక్రయించబడే ఉత్పత్తి. దీనిని నిల్వ చేయవచ్చు మరియు ఒక గ్లాసు నీటిలో సుమారు 2 స్పూన్ల సిరప్ ఉపయోగించి షర్బత్ తయారు చేయవచ్చు.

**2. మీరు 'గ్లోనోనియం' హోమియోపతి ఔషధం గురించి విన్నారా?**




గ్లోనోనియం అనేది అధిక లక్ష్య ఉపశమనాన్ని అందించే ఏకైక క్రియాశీల పదార్ధం. గుళికలు (మాత్రలు) నీరు లేదా ఆహారం అవసరం లేకుండా నోటిలో కరిగిపోతాయి. 4 నుండి 5 మాత్రల మోతాదు లేదా పలుచన ద్రవ రూపంలో తీసుకోవచ్చు. దయచేసి హోమియోపతి వైద్యుడిని సంప్రదించండి. ఇది దుష్ప్రభావాలను కలిగి ఉండదు మరియు హోమియోపతి సాధారణంగా సురక్షితమైన ఔషధం. ఒకే షరతు ఏమిటంటే, ఏదైనా హోమియోపతి ఔషధానికి ముందు మరియు తరువాత అరగంట గ్యాప్ తీసుకోవడం మంచిది. మరొక విషయం ఏమిటంటే, ఇతర అల్లోపతి లేదా ఆయుర్వేద మందులు లేదా బలమైన వాసనలు ఉన్న వస్తువుల దగ్గర ఉంచుకోకూడదు. గ్లోనైన్ లేదా గ్లోనోనియం 30 పొటెన్సీ వేడిలో కదలడానికి ముందు తీసుకుంటే సన్ స్ట్రోక్, తలనొప్పి మొదలైన వాటిని నివారిస్తుంది. ఇది ఏదైనా హోమియో స్టోర్‌లో తక్షణమే అందుబాటులో ఉంటుంది మరియు ప్రయాణంలో మీ వాలెట్ లేదా హ్యాండ్‌బ్యాగ్‌లో సులభంగా తీసుకెళ్లవచ్చు. లింక్‌లను సందర్శించండి: డాక్టర్ సలహా వినండి!

https://youtu.be/Kv5b44OYOXk;

https://youtu.be/v9sWUZTr4rg




**3. సుగంధ పాల్ గురించి మీకు తెలుసా?**

లింక్‌లను వీక్షించండి: https://fb.watch/j-xTG0wzrk/ మరియు https://youtu.be/2uJygxv8dZc



వేసవి కాలంలో ఈ ఉత్పత్తిని బందర్, మచిలీపట్నం, (AP)లో బాగా ప్రాచుర్యం పొందడం నేను చూశాను. ఇది సిరప్ రూపంలో లభిస్తుంది. మేము దాని నుండి పానీయాన్ని తయారు చేయవచ్చు. ఇది సహజ మూలికలు




మరియు మూలాలతో తయారు చేయబడింది.

**4. సబ్జా మరియు తులసితో కూడిన గ్రీన్ టీ -**

ఇప్పుడు కొన్ని చాయ్ హౌస్‌లలో సబ్జా గింజలు మరియు తులసి ఆకులతో కూడిన గ్రీన్ టీని కూడా అందిస్తారు. నేను నేషనల్ హైవేలో లాంగ్ డ్రైవ్‌లో ఈ రిఫ్రెష్ గ్రీన్ టీని తాగాను. కొంత నిమ్మ మరియు తేనె జోడిస్తే సరైన రుచి మరియు ఆరోగ్యాన్ని ఇస్తాయి.

**5. ప్రసిద్ధ వేసవి పానీయాలు -**

కొబ్బరి నీళ్లు, చెరుకు రసం, నిమ్మరసం, పుచ్చకాయ రసం మొదలైనవి వేసవి కాలంలో ఎక్కువగా ఉపయోగించే పానీయాలు.

**6. ఉష్ణోగ్రతలో నెమ్మదిగా మార్పు -**

వేడి వాతావరణం నుండి చల్లటి ఎయిర్ కండిషన్డ్ ప్రాంతాలకు లేదా చల్లని ప్రాంతాలకు వేడిలోకి నెమ్మదిగా మారాలని ఎల్లప్పుడూ సిఫార్సు చేయబడింది. ఇప్పుడు మనం కార్లు మరియు ఇళ్లలో ఎయిర్ కండిషనింగ్‌కు అలవాటు పడుతున్నాము. మనం డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, ఎండ నుండి కారులోకి ప్రవేశించిన వెంటనే AC ఆన్ చేస్తాము. కిటికీలను కొంత సమయం పాటు తెరిచి ఉంచి, ఆపై మొదట్లో లైట్ ఏసీ పెట్టుకుని, నెమ్మదిగా మరింత చల్లదనానికి మారవచ్చు. కొన్నిసార్లు హీట్ స్ట్రోక్‌తో తీవ్రంగా ప్రభావితమైనప్పుడు, చల్లని ప్రాంతాలకు వెళ్లడం, చల్లని నీటికి గురికావడం తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

*-వందన ఆదివిష్ణు*

## వడదెబ్బ నివారణా మార్గం

***వేసవికాలంలో వడదెబ్బ (సన్ స్ట్రోక్) వలన కలిగే సమస్య నుండి ఎలా బయటపడాలో నివారణా మార్గం, వైద్య నిలయం సలహాలు:***

1. వేసవి బారి నుండి తప్పించుకోవడానికి ముందుగా మనము రోజంతా మీరు ఎక్కువగా నీరు తాగుతూ ఉండాలి.

2. నూనె పదార్థాలు తినకూడదు.

3. ఇడ్లీ, గోధుమ రవ్వ ఉప్మా లేకపోతే పుల్కాలు తింటూ ఉండాలి.

4. ప్రతిరోజు కొబ్బరి నీళ్లు లేకపోతే సగ్గుబియ్యం జావా, మధ్యాహ్నం పూట చారన్నము తీసుకుంటూ ఉండాలి.

5. ఈ ఎండకి చాలామంది పెద్దవాళ్లే కాదు చిన్న పిల్లల దగ్గర నుండి అడ్డం పడుతూ ఉంటారు.

6. సుగంధి పాలు లేదా సుగంధి వాటర్. ఎంత ఎండ వున్నా వడ దెబ్బ తగలదు. దాహం వేసినపుడు తాగిన చలవ చేస్తుంది, యిందులో సబ్జా గింజలు ముఖ్యం.

7. నలుపు రంగు వేడిని ఎక్కువగా పీల్చుకుంటుంది. నల్ల బట్టలు వేసుకుని ఎండలో తిరిగితే సూర్యుడి నుండి విడుదల అయ్యే వేడిని అంతా నలుపు రంగు బట్టలు గ్రహిస్తాయి. దీనివలన మనకి వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉంది. అసలే విజయవాడ, శ్రీకాకుళం, రామగుండం, వేడి ఎక్కువ ఉండే ప్రాంతాలు.

నలుపు రంగు వేడిని, కాంతిని మాత్రమే కాకుండా మన చుట్టూ ఉన్న ఎన్నో రేడియషన్లను, ఎనర్జీలను కూడా పీల్చుకుంటుంది. వీటివలన మన ఆరోగ్యం దెబ్బతినే అవకాశమూ ఉంది. ఇవన్నీ చెప్తే ప్రజలకు అర్థం కాదు కాబట్టి నల్ల బట్టలు వేసుకోకూడదు అనే ఒక నమ్మకాన్ని పెద్దలు అలవాటు చేశారు.

మన ఆహార పద్ధతులు సరిగ్గా మనం చూసుకుంటే వడదెబ్బ నుంచి ఎంతో కొంచెం బయటపడవచ్చు

***- జె.వి. చంద్రబాబు***



# భువన కరణం

## గర్వించ దగిన మన కుల యుగ పుర్షుడు మన కీ. శే. వీణం వీరన్న

మనం మర్చిపోయిన తెలుగు జాతి ముద్దుబిడ్డ...

రావ్ బహుద్దూర్ వీణం వీరన్న! శిష్ట కరణం జాతి




గర్వించ దగిన మన కుల యుగ పుర్షుడు మన వీరన్న

రావ్ బహుద్దూర్ వీణం వీరన్న... సబ్ ఇంజినీర్. ధవళేశ్వరం అనకట్ట ప్రాజెక్టు ప్రముఖ పాత్ర పోషించారు కాటన్ దొరకు కుడి భుజముగా, సోదర సమానుడుగా ఉండేవారు. ఈ ఇంజనీర్ గురించి చాలా మందికి తెలియదు.

ఉభయ గోదావరి జిల్లాలు సస్యశ్యామలం అవటానికి కారకుడు... సర్ ఆర్ధర్ కాటన్ దొర... నిజమే, అయితే ఆయనకు చేదోడు వాదోడుగా సహకరించిన తొలి తెలుగు ఇంజనీర్ వీణం వీరన్న. ఈ గోదావరి జిల్లాలను అన్నపూర్ణ' లా మార్చిన కాటన్‌దొర కి వెన్నెముకలా నిలిచిన ఇంజినీరు ఎవరు అంటే దాదాపు చాలా మందికి తెలియదు.

చరిత్ర 'చీకట్ల'లో కలసిపోయిన ఆయన పేరే శ్రీ వీణంవీరన్న.

బ్రిటిష్ వారు అయిన కాటన్ దొర కు తనది కాని ప్రాంతంలో... తన భాష కాని వాళ్లతో అంత పెద్ద నిర్మాణ పనిని తలకెత్తుకున్న ఆయనకు తలలో నాలుకలా నిలిచారు వీరన్న. వీణం వీరన్న గారు వీరరాఘవమ్మ... కొల్లయ్య దంపతులకు 1794... మార్చి 3న జన్మించారు. తండ్రి కొల్లయ్య మచిలీపట్టణంలో బ్రిటిష్ ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగిగా చేసేవారు. వీరన్న ప్రాథమిక విద్యను రాజమండ్రిలో పూర్తి చేసుకున్నారు.

ధవళేశ్వరానికి చెందిన వెంకాయమ్మ గారితో వీరన్న గారికి వివాహమైంది. వారికి వెంకటరత్నం, జనార్ధనస్వామి... కొల్లయ్య... సీతారామస్వామి... బాపమ్మలు సంతానం. మచిలీపట్టణం ఆంగ్లోఇండియన్ కళాశాలలో ఉన్నత విద్యను పూర్తిచేసిన వీరన్న... తన తండ్రి సూచన మేరకు ఇంజినీరింగ్ చదివేందుకు బెంగాల్ వెళ్లారు. అప్పుడు ఆంగ్లేయుల ప్రధాన పాలన కేంద్రం కలకత్తా... ఇంజినీరుగా ఆయన శిక్షణ మాత్రం మద్రాసులో సాగింది.

1840 నాటికి రాజమండ్రి వచ్చి నీటిపారుదల శాఖలో ఉద్యోగ జీవితం మొదలుపెట్టారు. ఆ సమయంలోనే... 1844లో గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన ఆర్థర్ కాటన్ తో వీరన్నకి పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి కాటన్ దొరకు సహాయకుడిగా వీరన్న కొత్త జీవితాన్ని ప్రారంభించారు. తనకంటే వయసులో పెద్దవాడైన వీరన్నని కాటన్ దొర సోదర సమానుడిగా గౌరవించేవారు. ప్రయాణ సౌకర్యాలు అంతగాలేని ఆ కాలంలో... కాటన్ దొర తో పాటు గోదావరి తీరం వెంబడి కాలినడకన, గుర్రాల మీద వెళ్తూ ఆనకట్ట నిర్మాణ పనులను వీరన్న పర్యవేక్షించారు.

రాజమండ్రి నుంచి అటు గోదావరి పుట్టే త్రయంబకం., ఇటు సముద్రంలో కలిసే వరకు దాదాపు 1500 కిలోమీటర్ల ఎగువ దిగువ పరివాహక ప్రాంతాల్లో, కాటన్ దొర విస్తృతంగా పర్యటించారు.

ఆ సమయంలో వీరన్న ఆయన వెన్నంటి ఉన్నారు. భోజన సదుపాయాలు లేని మార్గాల్లో, నెలల తరబడి ప్రయాణించిన వారిద్దరూ... అరటి, మామిడి, జామపండ్లు తింటూ, గోదావరి నీళ్లు తాగుతూ ముందుకు సాగిపోయేవారు.

ఆనకట్ట నిర్మాణం సమయానికి తూర్పు- పశ్చిమ గోదావరి, కృష్ణా_జిల్లాలు కలిసి రాజమండ్రి జిల్లాగా ఉండేవి. బ్రిటిష్ కాలంలో దేశాన్ని ఎన్నో కరువులు పీడించాయి. ఓ వైపు గోదావరి, కృష్ణా నదుల నీళ్లు వృథాగా సముద్రంలో కలిసేవి. మరోవైపు ప్రజలు కరవుల బారినపడి తీవ్ర ఇక్కట్ల పాలయ్యేవాళ్లు. దానితో ఈ నదుల నీళ్లను వ్యవసాయ అవసరాలకు వినియోగించుకునేలా చేయాలని సంకల్పించింది ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం... కాటన్ దొర ప్రోద్బలంతో...!

ఈ పనికి కాటన్ దొర ని నియమించింది... ప్రభుత్వం...! దీనికోసం ప్రణాళిక సిద్ధం చేసుకుని కాటన్ గారితో కలిసి వీరన్న మారుమూల ప్రాంతాల్లో సంచరిస్తూ, ఆయా ప్రాంతాల రైతులను చైతన్యపరిచారు. ఆనకట్ట పనులు ప్రారంభమైన తొలినాళ్లలో గోదావరి జిల్లాల నుంచి పనిచేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. దానితో ఒడిశా... బెంగాల్‌ల నుంచి వందలమందిని ధవళేశ్వరానికి రప్పించారు. వీరన్న వాళ్లకు కావాల్సిన శిక్షణ ఇస్తూ, రోజువారీగా చెల్లించే కూలీ డబ్బుల్ని నిక్కచ్చిగా ఇచ్చేవారు.

ఇది గ్రహించిన గోదావరి ప్రజలే కాకుండా, కృష్ణా గుంటూరు శ్రామికులు కూడా తమంత తాముగా ఆనకట్ట నిర్మాణానికి ముందుకువచ్చారు. వీరన్న తన కుటుంబానికి ఉన్న పలుకుబడి పరిచయాలతో, మన్యప్రాంతం కోయవారిని కూడా ఆనకట్ట పనులకు కుదర్చారు. పనికి కొత్తయిన వాళ్లకు తగిన శిక్షణ ఇప్పించారు. కూలీలను ఉత్సాహపరిచేందుకు... పనిచేయని ఆదివారం కూలి సొమ్మును కూడా శనివారం సాయంత్రమే ఇచ్చేవాళ్లు.

ఇది కూలీల్లో ఆనకట్ట నిర్మాణ అధికారులంటే విశ్వాసం పెరిగేలా చేసింది. వీరన్న శ్రామికుల కోసం గోదావరి తీరాన నివాసాలు ఏర్పాటు చేసి, వాళ్ల ఆరోగ్య రక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

మొత్తానికి 1851 నాటికి పదివేల మందికి పైగా శ్రామికులను సమకూర్చి, ఈ మహాయజ్ఞం పూర్తయ్యేలా చేశారాయన. 1848, 1851లలో ప్రభుత్వం నుంచి సొమ్ము రావటం ఆలస్యమైనా పనులు ఆగకుండా శ్రామికులను వీరన్న ఉత్తేజపరిచారు. ఆనకట్ట నిర్మాణానికి కంకణబద్ధులైన కాటన్ దొర... వీరన్నపట్ల ఆంగ్లేయ (బ్రిటిష్) అధికారులకు అసూయ ఏర్పడింది. దాంతో వాళ్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసేవాళ్లు. వీటివల్ల ఒకానొక సందర్భంలో ఆనకట్ట నిర్మాణం ఆగిపోయిందనే వదంతులు కూడా వచ్చాయి.

అలాంటి సమయంలోనూ వీరన్న... కాటన్ దొరల మీద ఉన్న గౌరవం... విశ్వాసం శ్రామికులతో ఏ ఆటంకాలు లేకుండా పనిచేయించింది. ఇదంతా గమనించిన ప్రభుత్వం తన అభిప్రాయాన్ని మార్చుకుని, ఆనకట్ట నిర్మాణానికి కావాల్సిన డబ్బు, ముడిసరకులను ఎప్పట్లా సరఫరా చేసింది.

చివరికి 1852 మార్చి 31 నాటికి పని పూర్తయింది. ఆనకట్ట పూర్తయ్యాకే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పేర్లు వాడుకలోకి వచ్చాయి.

వీరన్న సహకారం, కృషి, పట్టుదల, నిజాయతీ, అంకితభావం కారణంగానే తన కల నెరవేరిందని గ్రహించిన కాటన్ దొర, ఆంగ్లంలో స్వదస్తూరితో 'శ్రీ వీణం వీరన్న అనే హైందవ పురుషోత్తముడు నాకు లభించకుండా ఉండి ఉంటే, నేను అనుకున్నట్లుగా ఇంతవేగంగా గోదావరి ఆనకట్టను పూర్తిచేయలేక పోయేవాణ్ని' అని రాసుకున్నారు. ఇంతేకాకుండా వీరన్న శ్రమకు ప్రతిఫలంగా... ఆయనకు ఇంకా ఏదైనా మేలు చేయాల్సిందిగా, ఈస్టిండియా కంపెనీని... విక్టోరియా మహారాణిని అభ్యర్థించారు.

దాని ఫలితంగా కంపెనీ ఆనకట్టకు సమీపంలో ఉన్న మెర్నిపాడు గ్రామశిస్తును (ఆ రోజుల్లో రూ. 500కు పైగా) వీరన్నకు శాశ్వతంగా దఖలుపరిచింది. అంతేకాదు ఆయనకు రావుబహదూర్ బిరుదునిచ్చి సత్కరించింది. ఆనకట్ట నిర్మాణ సమయంలో అనేక పర్యాయాలు కాటన్ దొర అస్వస్థతకు గురయ్యారు. ఆస్ట్రేలియా, లండన్‌లకు నెలల తరబడి వెళ్లేవారు. అయినా వీరన్న కూలీలను సమన్వయపరుస్తూ నిర్మాణ పనులు సమర్థంగా నిర్వహించారు.

నిర్మాణ సమయంలోనూ, అనంతరం కురిసిన వర్షాల కారణంగా గోదావరికి వరదలు వచ్చి... చిన్నాపెద్ద ప్రమాదాలు వచ్చి పడినా సకాలంలో ప్రభుత్వం ఆనకట్టకు తగిన మరమ్మతులు చేపట్టేలా చేశారాయన.

1852లో ఆనకట్ట నిర్మాణం పూర్తయిన నాటినుంచి 1867లో మరణించేవరకు, ధవళేశ్వరం హెడ్‌లాక్ క్వార్టర్సే వీరన్న చిరునామాగా ఉంది. ఆయన కోరిక మేరకు నేటి ధవళేశ్వరం హెడ్‌లాక్ ప్రాంతంలోనే, ఆయన పార్థివ దేహానికి దహన సంస్కారాలు జరిపి అస్తికలను గోదావరిలో నిమజ్జనం చేశారు. అంతేకాదు ఆయనను దహనం చేసిన ప్రాంతంలో ఉన్న రాతిగోడ మీద, వీరన్న పేరును ఆంగ్లంలో వి. వీరన్న... రావ్ బహదూర్... సబ్ఇంజినీర్... 1867...!

అని చెక్కించారు అప్పటి ఆనకట్ట ఉద్యోగులు.

1940లో బులుసు సాంబమూర్తి కాటన్ దొర విగ్రహం దగ్గరే వీరన్న వివరాలు తెలిపే శిలాఫలకాన్ని చెక్కించారు. 1986లో వచ్చిన వరదలో కాటన్ దొర విగ్రహంతోపాటు ఈ శిలాఫలకం కూడా కొట్టుకుపోయింది. 1988లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రోద్బలంతో, ధవళేశ్వరం బ్యారేజీ దగ్గర నిర్మించిన కాటన్ మ్యూజియం లో వీరన్న చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఇప్పుడది మసకబారిపోయింది. తనకెంతో సాయమందించిన వీరన్నని, కాటన్ దొర మరచిపోలేదు. కానీ మనం మర్చిపోయాం. ఇలాంటి మహానుభావుల గురించి చెప్పుకోవడం ఎంతో అదృష్టం... అయితే భావి తరాలకు ఇలాంటి గొప్ప వారి గురించి తెలిసేలా ప్రభుత్వాలు ఆయన విగ్రహాన్ని ఏర్పరచి. ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి.

(రక్త దాహం... రాజకీయ లబ్ధి... ప్రాంతీయ విద్వేషాలతో... జలజగడాలతో కునారిల్లే వారికి అంకితం...)

*- పేరూరి సత్యనారాయణ DVS*



# మన సంపదలు

## ఇది మీకు తెలుసా?

### శిష్టకరణములు వైశ్యునికి శూద్రలకు కలిగిన సంతానమా?

వంగదేశములో ఒక కాయస్త కుటుంబములో జన్మించిన వివేకానందుడు క్షత్రియునకు బ్రాహ్మణ స్త్రీ వలన కలిగిన సంతానమునకు వారసుడు గనుక మనుస్మృతి, పరాశరస్మృతి, అమర కోశముల ననుసరించి తాను 'శూతుడు' గనుక మోక్ష సాధనకు అనర్హుడని ఆనాటి వంగదేశపు బ్రాహ్మణులు అన్నారు. దానికి వివేకానందుడు ఇచ్చిన సమాధానం:

"యమాయ ధర్మరాజాయ చిత్రగుప్తాయ వైనమః" అను మంత్రాన్ని జపిస్తూ, ఎవరి పాదారవిందములను బ్రాహ్మణులు నమస్కరిస్తారో ఆ చిత్రగుప్తుడే మా క్షత్రియ వంశానికి మూలపురుషుడు.

వివేకానందుని పై మాటలను బట్టి చిత్రగుప్త వంశీయులైన వంగదేశపు కాయస్తులు (క్షత్రియులు) శూతులైనప్పటికీ కాయస్తులుగా చెప్పుకుంటున్నారని స్పష్టమౌతుంది.

భవిష్య పురాణములో ఒక గాథ ఉన్నది - కాయస్తులకు సంబంధించినది. కాయస్తునికి మారుతి కన్య వలన కలిగిన ముగ్గురు కాయస్తులు వివాహము చేసుకున్న రాచకన్యలకు పుట్టిన బిడ్డలకు వారి తల్లులను బట్టి అంబష్టుడు, మహిష్యుడు, సూతుడనే పేర్లు వచ్చాయి. వారి వంశీయులే అంబష్ట కాయస్తులు, మహిష్య కాయస్తులు, సూత కాయస్తులుగా పిలవబడుతున్నారు. ఈ పురాణములో శిష్ట కాయస్తుల ప్రసక్తి లేదు. ముగ్గురు కాయస్త సోదరులకు ముగ్గురు రాచకన్యల వలన కలిగిన బిడ్డలు వేర్వేరు కాయస్తులెలా ఔతారు? తల్లులను బట్టి వేర్వేరు శాఖల వారెందుకయ్యారు? ఇది అర్థము లేనిదిగా కనిపిస్తున్నది కదా.

బ్రాహ్మణ స్త్రీకి క్షత్రియ పురుషుని వలన కలిగిన సంతానం సూతులనబడ్డారు. గానీ వారు కాయస్తులు (క్షత్రియులు) గా చెప్పుకున్నారు గనుకనూ వారు క్షత్రియ ధర్మాలు పాటిస్తున్నారు గనుకనూ ఈ క్రింది శ్లోకములో "సూత క్షత్రియ ధర్మాణి" అని వ్రాసారు.

శ్లో: సూత క్షత్రియ ధర్మాణి ధీ మంతశ్చైవ కీర్తితః

తేషాం వైశస్త్ర భేధనే దతాశర్మేత్ చేచ్యతే.

శుక్రాచార్యుడు బ్రాహ్మణుడు, అతని కుమార్తె దేవయాని. ఈమె క్షత్రియుడైన యయాతిని వివాహం చేసుకున్నది, క్షత్రియ పురుషుడైన యయాతికి బ్రాహ్మణ స్త్రీ అయిన దేవయానికి పుట్టిన వారు (మను స్మృతి ననుసరించి) సూతులు అనబడాలి. ఈ యయాతి వంశీయులే కదా పాండవులు. పాండవులు క్షత్రియులైనపుడు క్షత్రియనికి బ్రాహ్మణ స్త్రీ వలన కలిగిన సంతానమంతా క్షత్రియులమని చెప్పుకోవడంలో తప్పేముంది?

భారత గాథను శౌనికాది మునీంద్రులకు చెప్పిన ఉగ్రశవుడూ, ధృతరాష్ట్రునకు కురుక్షేత్ర ఘట్టములను వివరించిన సంజయుడు, విరాటపర్వములోని కీచకుడు, కర్ణుని పెంచిన అదిరథుడు- వీళ్ళంతా సూతులే. (సూతులన్నా సూద్రులన్నా అర్థమొకటే).

వంగదేశములోని కాయస్తులు బ్రాహ్మణుల కంటే, క్షత్రియుల కంటే తక్కువ జాతివారనీ, వైశ్యుల కంటే ఎక్కువ జాతివారనీ పరిగణించ బడుతుండేవారు. బ్రాహ్మణులు బ్రహ్మ దేవుని ముఖము నుండి, క్షత్రియులు బ్రహ్మ దేవుని బాహువుల నుండీ, కాయస్తులు బ్రహ్మ దేవుని శరీరము నుండీ (కాయమునుండి), వైశ్యులు బ్రహ్మ దేవుని ఉర్వుల నుండీ, శూద్రలకు బ్రహ్మ దేవుని పాదములనుండీ పుట్టారని కొందరు వ్రాసారు. శరీరంలో వరుస క్రమంలో ముఖము తరువాత బాహువులు, కాయము, ఉర్వులు, పాదములు గనుక బ్రాహ్మణ, క్షత్రియ, కాయస్త, వైశ్య, సూద్రులు ఆ క్రమములో వస్తారని కొందరు పురాణ కర్తలు అభిప్రాయ పడ్డారు. అలాగునైతే ఐదు జాతులు ఉండాలి, భగవద్గీతలో చెప్పబడినవి నాలుగు జాతులే కదా!

అనేక పురాణములలో చెప్పబడిన దానికి భిన్నంగా శిష్టకరణ జాతి గురించి "బృహద్ధర్మ పురాణము" లో చెప్పబడినది. కాళిదాసు వ్రాసిన "రఘువంశము" ఆధారంగా ఈ బృహద్ధర్మ పురాణములో ఆ విధముగా వ్రాసి ఉండవచ్చును. ఉత్తర హిందూదేశములో నున్న సూత కాయస్తులు, అంబష్ట కాయస్తులు, మహిష్య కాయస్తులు, శిష్ట కాయస్త జాతులలో నొకటైన అంబష్ట కాయస్తులు వైశ్యునికి సూద్ర స్త్రీ వలన కలిగినారని "అమరము" లో వ్రాయబడింది. కాయస్తులందరూ అదే సంతానం కాదు. అందువలన వైశ్యునికి సూద్ర స్త్రీ వలన కలిగిన వారు శిష్టకరణములు అనడం సరికాదు. శిష్ట కాయస్తులే శిష్టకరణములు అనడంలో సందేహంలేదు.

*రచన – కరకవలస గంవస్వామి*

*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు*

*విజయ నగరం*

*గమనిక – పైన రాసిన విషయాలు రచయితా స్వీయ అభిప్రాయములు.*

## చిన్ ముద్ర

మార్చి 2023 లేఖ పత్రిక లో 19 వ పేజీ కుడి కాలమ్ పోస్ట్ చదివిన వారు **వాయు ముద్ర**ను అభ్యసించి ఉంటారని అనుకుంటున్నాను. దానిని అభ్యసించినపుడు మీ అనుభవాన్ని చదవాలని నాకు ఆసక్తిగా ఉంది.

ఈ సారి భౌతిక శరీరంపై, మానసిక శరీరంపై ముద్ర ప్రభావాన్ని ప్రస్తావిస్తాను. ఈ రోజు మనం **చిన్ ముద్ర** యొక్క శక్తి మరియు ప్రభావాన్ని అర్థం చేసుకుందాం.




చిన్ అంటే చిత్ (మనస్సు), ముద్ర అంటే సీల్ చేయుట (మూసివేయుట) అని అర్థం. మన మనస్సును మనం కొన్ని వేలి సంజ్ఞల అభ్యాసంతో రక్షించినప్పుడు, అది చిత్ యొక్క పునరుజ్జీవనం మరియు ఉద్భవాన్ని సృష్టిస్తుంది.



బొటనవేలు మరియు చూపుడు వేలు కలయికతో చిన్ ముద్ర జరుగుతుంది. బొటనవేలు **అగ్ని మూలకాన్ని (నాడీ వ్యవస్థ)** మరియు చూపుడు వేలు **గాలి మూలకాన్ని (కదలిక)** సూచిస్తాయి. ఈ 2 వేళ్ల మొనలను కలపడం ద్వారా మూలకాల మధ్య చర్యను మిళితం చేస్తాము. మన నాడీ వ్యవస్థ గాలి మూలకంతో కలిపినప్పుడు శరీర వ్యవస్థలోని శక్తిని స్వేచ్ఛగా కదిలించడానికి అవకాశం లభిస్తుంది. **నాడుల** గుండా శక్తి కదులుతుంది. ఇడా, పింగ్ల, సుసుమ్నా నాడి శక్తి వాహకాలు.

ఈ ప్రక్రియను ప్రాణం అంటారు/ ప్రాణశక్తి శరీరమంతా ప్రవహిస్తుంది. శక్తి సాఫీగా ప్రవహించినప్పుడు; ప్రశాంతతకు దారితీసే విధంగా ఇది రద్దీ/అవరోధం/అవరోధం/వ్యాధికి చాలా దూరంగా ఉంచుతుంది, ఎందుకంటే నాడుల వ్యవస్థలో తిరోగమనం ఉండదు, మరియు ఈ శక్తులు నాడిలలో శాంతి మరియు స్పష్టతను తీసుకురావడానికి ఉపయోగంగా ఉంటాయి. మానసికంగానే కాక శారీరకంగా కూడా మనలోని చైతన్యాన్ని మేల్కొల్పడానికి మూలంగా మారుతాయి.

మనం ప్రతిరోజూ శ్రద్ధగా, బుద్ధిపూర్వకంగా సాధన చేసినపుడు శక్తి యొక్క స్వేచ్ఛా ప్రవాహం పెరుగుతుంది. ఇది ప్రాణాధారమైన శరీర పొరను ప్రభావితం చేయడం ప్రారంభిస్తుంది, తరువాత నిరంతర అభ్యాసంతో అది స్థూల శరీర పొరను ప్రభావితం చేస్తుంది, తరువాత ఇది సూక్ష్మ శరీర పొరకు క్రమంగా ప్రయాణిస్తుంది. ఇది క్రమేణ కరణ్ శరీర పొరను చేరుకుంటుంది మరియు లోపల శాంతి మరియు ప్రశాంతతను కూడబెట్టుకుంటుంది. యోగక్రియలో దీనిని ధ్యాన స్థితి అంటాం.



**హోలిస్టిక్ హెల్త్ మెంటార్**

**శ్రీమతి కల్లోలిని పాత్రో**

**సంప్రదించండి:**

kallolinipatro@yahoo.co

# ఐక్యవేదిక పేజీ

## లేఖ బృందం

| ముఖ్య సంపాదకులు | గౌరవ సంపాదకులు | ముఖ్య ప్రచురణ కర్త | ఉప ప్రచురణ కర్త | స్థాపక ప్రచురణ కర్త |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| చంద్రబాబు జేవీ<br>80748 00939 | సదాశివుని లక్ష్మణ రావు<br>92477 83307 | వందన ఆదివిష్ణు<br>80560 18566 | దశమంతరావు శిల్ప | నరహరినాథ్ శేఖరమంత్రి<br>98814 03533 |

సహ సంపాదకులు

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| రవి కరకవలస<br>96522 33372 | నరసింహారావు మంత్రి<br>87127 15448 | చంద్రమౌళి డబ్బీరు<br>70139 42649 | అవిలాల శ్రీధర్<br>70757 35811 | ఆర్తి పట్నాయక్<br>83191 11213 |

కరెస్పాండెంట్లు

| | | | | |
|---|---|---|---|---|
|  |  |  |  |  |
| నరేష్ దశిమంత్రి<br>96405 67625 | మహేశ్వర్ నాగుమంత్రి<br>98930 31580 | శ్రీనివాస లుంబూరు<br>78694 79400 | బాల గంగాధర్ మంత్రి<br>90467 86101 | అనంత ప్రసాద్ డొంకాడ<br>99634 36716 |

## ఆన్‌లైన్/సోషల్ మీడియా బృందం

| | |
|---|---|
|  |  |
| భరత్ వికాస్<br>82976 71717 | యజ్ఞ వివేక్<br>63018 56878 |

## ఇతర లేఖ సహకర్తలు, ఐక్యవేదిక సభ్యులు, శ్రేయోభిలాషులు

| | | | | | |
|---|---|---|---|---|---|
|  |  |  |  |  |  |
| విజయ కుమారి జె | సవిత మణిపాత్రుని | రాగ చంద్రిక పి | రష్మీ పట్నాయక్ | శశాంక్ పట్నాయక్ | శ్రవణ్ రాయగడ |
|  |  |  |  |  |  |
| సురేష్ డబ్బీరు | రాజేష్ అంపోలం | సత్యారావు బలివాడ | గౌరీప్రసాద్ కరకవలస | "కవి" మూర్తి | నారాయణరావు మోటూరి |

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరఫున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.